## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

సంపుటి : 03 సంచిక : 144 ఎడిటర్ : వేణు గోపాల్ రెడ్డి పేజీలు : 08, వెల రూ. 2రూ/ మంగళవారం - 24 - డిసెంబర్- 2024


## వైసీపీ హయాంలో మున్సిపల్ నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణ



- ●మున్సిపాలిటీకి ఫీజు చెల్లిస్తే అనుమతులు వస్తాయన్న నారాయణ
- ●ఆధునిక సాంకేతికతతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడతామని వెల్లడి
- ●ప్రస్తుతం పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని చెప్పారు.

అమరావతి: పట్టణ ప్రాంతాల్లో ఐదు అంతస్తుల వరకు భవన నిర్మాణాలకు ప్రత్యేక అనుమతులు అవసరం లేదని ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. మిగతా..2లో

# బీసీ వెల్ఫేర్‌పై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు



వివరాలు 2లో..

- బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై కసరత్తు
- నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.
- 2వేల మందికి ఉపాధి కల్పించే యూనిట్‌ను ఏర్పాటు
- పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉపాధి కల్పనా యూనిట్లను పర్యవేక్షించాలని ఆయా

అమరావతి: బీసీ వెల్ఫేర్‌పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ(సోమవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టంపై మంత్రుల కమిటీ సూచనలపై కసరత్తు చేశారు.

## పుష్ప సినిమాపై సీతక్క హాట్ కామెంట్స్

- ●పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు
- ●సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు.
- ●సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం



ములుగు, డిసెంబర్ 23: అల్లు అర్జున్ హీరోగా నటించిన పుష్ప సినిమా వివాదంపై తెలంగాణ మంత్రి సీతక్క సోమవారం ములుగులో సంచలన వ్యాఖ్యలు చేశారు. జై బీమ్ లాంటి సందేశాత్మక సినిమాలకు అవార్డులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిత్రాలకు ప్రోత్సాహకాలు సైతం లేవన్నారు. కానీ ఒక స్మగ్లర్.. పోలీస్ దుస్తులు విప్పి నిలబెట్టి.. పోలీస్‌స్టేషన్ కొన్న సినిమాలకు మాత్రం కేంద్ర ప్రభుత్వం అవార్డులు ఇవ్వడం దేనికి సంకేతమన్నారు. స్మగ్లర్ హీరో అంటే అదేం సినిమా? అని మంత్రి సీతక్క ప్రశ్నించారు. స్మగ్లర్ హీరో.. స్మగ్లింగ్ కట్టడి చేసే పోలీస్.. విలన్ ఎలా అవుతాడని మంత్రి సీతక్క సందేహం వ్యక్తం చేశారు.

### 2024: ఢిల్లీ మద్యం కుంభకోణం.. రాజకీయ ప్రకంపనలు

అయితే సందేశాత్మక సినిమాలు తీస్తే ప్రజలు స్వాగతిస్తారని ఆమె స్పష్టం చేశారు. రెండు హత్యలు చేసిన నేరస్థుడు మహారాష్ట్రలో పుష్ప 2 సినిమా చూస్తూ దొరికిపోయాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇలాంటి సినిమాలు నేర ప్రవృత్తిని పెంచేలా ఉన్నాయని మంత్రి సీతక్క ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా..2లో

## తప్పు చేసిన వారు తప్పించుకోలేరు..



- ●కూటమి ప్రభుత్వం వచ్చాక రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు
- ●గత ప్రభుత్వం రైతులకు రూ.1600 కోట్లు బకాయిలు పెట్టిందని..
- ●రైతు పండించే పంటను కొనుగోలు చేసి నాలుగు గంటల్లో డబ్బులు వేస్తున్నామన్నారు.
- ●వర్షాలకు దెబ్బతిన్న ప్రతి ధాన్యపు గింజా కొంటామని స్పష్టం చేశారు.

శ్రీకాకుళం, డిసెంబర్ 23: గత ఐదేళ్లలో రైతు బక్క చిక్కిపోయాడని.. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతు సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

## అడిగినవాళ్లను అదరగొడుతుండు.. ప్రశ్నిస్తే పగబడుతుండు..

- ● రేవంత్ ఏడాది పాలనలో ఓర్లుడే కానీ.. ఓదార్పు లేదన్నారు.
- ●అడిగినవాళ్లను అదరగొడుతున్నాడని.. ప్రశ్నిస్తే పగబడుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు.
- ● రేవంత్ ఏడాది పాలనలో ఓర్లుడే కానీ.. ఓదార్పు లేదన్నారు.
- ● నమ్మి ఓట్లేస్తే ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చాడని..
- ●ఏడాది పాలనలో రైతుబంధు ఇయ్యలే.. యాసంగి రైతుబంధు ఎప్పుడు ఇస్తావో చెప్పు అని అడిగామన్నారు.

హైదరాబాద్ : సీఎం రేవంత్‌రెడ్డి అడిగినవాళ్లను అదరగొడుతున్నాడని.. ప్రశ్నిస్తే పగబడుతున్నాడని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ మెదక్ జిల్లా కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రిస్మస్ కానుకలు ఇవ్వలేదని ఆరోపించారు. కేసీఆర్ అధికారంలో ఉండగా క్రిస్మస్ అధికారికంగా నిర్వహించామని గుర్తు చేశారు. అన్ని మతాలకు రేవంత్



వివరాలు 2లో..

రెడ్డి అన్యాయం చేశాడన్నారు. రేవంత్ ఏడాది పాలనలో ఓర్లుడే కానీ.. ఓదార్పు లేదన్నారు. అడిగినవాళ్లను అదరగొడుతుండని.. ప్రశ్నిస్తే పగబ డుతుండని మండి పడ్డారు. అసెంబ్లీ లో రేవంత్ అన్ని అబద్ధాలు మాట్లాడుతూ.. అసెంబ్లీని అపవిత్రం చేశాడంటూ మండిపడ్డారు.

### రేవంత్ పాలనలో క్రైమ్ రేట్ 41శాతం పెరిగింది..

రాష్ట్రంలో క్రైమ్‌రేట్ 41శాతం పెరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కేసీఆర్ ఏడాది పాలనలో 25వేల కేసులయితే.. రేవంత్ పాలనలో 35వేల కేసులు పెరిగాయన్నారు. పరిపాలనలో సీఎంగా.. హోంమంత్రిగా ఫెయిల్ అయ్యాడని విమర్శించారు. మిగతా..2లో

## రేవతి కుటుంబానికి మైత్రీ మూవీ మేకర్స్ రూ.50 లక్షల ఆర్థిక సాయం



- సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి
- బాధిత కుటుంబాన్ని కలిసి చెక్కు అందించిన నిర్మాత నవీన్
- కిమ్స్‌లో శ్రీతేజ్‌ను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి

## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు..




ఈరోజు మరోసారి మోహన్ బాబు పిటిషన్‌పై హైకోర్టు విచారించింది.

హైదరాబాద్, డిసెంబర్ 23: నటుడు మంచు మోహన్ బాబుకు తెలంగాణ హైకోర్టు షాకిచ్చింది. ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. మోహన్‌బాబుపై రాచకొండ పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు నమోదు అయ్యింది. ఈ నేపథ్యంలో మోహన్ బాబు తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఇదే అంశంపై గతంలో హైకోర్టులో విచారణకు రాగా..

## నెల్లూరులో.. యువకుడిని చితక్కొట్టిన దెయ్యం..!



నెల్లూరు :దెయ్యం.. కళ్లకి కనిపించదు. ఉందో.. లేదో.. కూడా నిర్ధారించడం కష్టం. కానీ, ఈ పేరు వింటేనే చాలామందికి హడల్! సినిమాల్లో చూపించినట్లుగా నిర్మానుష్యమైన ప్రాంతాలు, పాడుబడ్డ బంగాళాల్లో దెయ్యాలు తిరుగుతుంటాయని నమ్ముతుంటారు. కొందరేమో, ఈ కాలంలో కూడా ఆత్మల గోలేంటని కొట్టిపడేస్తారు. ఇప్పుడిదే విషయం చర్చనీయాంశంగా మారింది నెల్లూరు జిల్లాలో. పగలు, రాత్రి తేడా లేకుండా రోడ్లపై తిరిగేవాళ్లపై దెయ్యం దాడిచేస్తోందనే పుకార్లు షికారు చేస్తున్నాయి. ఇంతకీ, ఏం జరిగిందంటే.. నెల్లూరు : దెయ్యం పేరు చెబితే ఎలాంటి వారైనా భయపడాల్సిందే..

## రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ నడిపేది బీజేపీ..



- ● ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ పార్టీ నడిపిస్తున్నదని
- ● దీన్ని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది”.
- ● ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మిగతా..2లో

# ఇద్దరు మిత్రులు 2

జనసముద్రంన్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 : ద్వారకాతిరుమలజి ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మూల స్తంభాలుగా నిలిచిన బావ బామ్మర్దులు దేవాలయంలో మా రూటే సపరేటు అంటున్నారు, వీరిద్దరూ సంవత్సరాల తరబడి దేవాలయంలో వీరు హవా కొనసాగుతుంది, వీరి ఇరువురిని ఎవరైనా ప్రశ్నిస్తే ఆ ఉద్యోగి పైన నలుగురు ఉద్యోగస్తులను కలుపుకుని హింసించడం మొదలు పెడతారు ఈ బావ బామ్మర్దులు,దేవాలయం ఉన్నతాధికారులను మెప్పించడంలోనూ వారిని గుప్పెట్లో పెట్టుకోవడంలోనూ ఈ ఇద్దరు సిద్ధహస్తులు, వీరు అనుకుంటారు మావల్లే స్వామి వారి దేవాలయం అభివృద్ధి చెందుతుంది అనుకుంటారు, ఆ అభివృద్ధిలో జేబులు దండుకుంటున్నారు అని భక్తులకి తెలుసు, గ్రామస్తులకు తెలుసు, దేవాదాయ కమిషనర్ ఆర్డర్ ప్రకారం దేవాలయ ఉద్యోగులు ప్రతి మూడు నెలలకు ఒకసారి అంతర్గత బదిలీలు చేయాలి కానీ ఇక్కడ ఉండవు, బావా బామ్మర్దులపై ప్రేమతో పనిచేసే ఉద్యోగులకు వారికి కోరిన చోటే ఉద్యోగాలు, వీరిలో ఒక ఆయన అయితే దేవుని



భూములు మొత్తం ఈయనవిగా భావిస్తాడు, అసలు స్వామివారికి ఎంత భూమి ఉంది అని గాని ఏ ఏ ఊర్లలో భూములు ఉన్నాయని గాని భక్తులకు గ్రామస్తులకు ఇప్పటివరకు ఎవరికీ తెలియదు, ఈ బావ బామ్మర్దుల ఆస్తులు కోట్లలో ఉంటుందని భక్తులు గ్రామస్తులు చెవులు కొరుక్కుంటున్నారు, ఏది ఏమైనా వీరి ఇరువురి గురించి ఆ శ్రీనివాసుడికే తెలియాలి.

## విశాఖ వాసులకు గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి



- ● అభద్రతా భావం వద్దంటూ కార్మికులను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సూచించారు.
- ● 7 లక్షల79 వేల మందికి ఉపాధి కల్పించామన్నారు.
- ● ఎన్డీయే ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన అనంతరం రైల్వే జోన్ అంశాన్ని ముందుకు తీసుకెళ్లామని స్పష్టం

విశాఖపట్నం, డిసెంబర్ 23: విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కష్టాల నుంచి గట్టు ఎక్కించేందుకు మిగతా..2లో

## మరోసారి ఉదారత చాటుకున్న మంత్రి నారా లోకేశ్..

మొదటి పేజి తరువాయి

మంత్రి లోకేష్ చేసిన సాయంపై విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళానికి చెందిన మురపాల అనూష అనే విద్యార్థిని నూజివీడు ట్రిపుల్ ఐటీలో ఇంజనీరింగ్ మొదటి ఏడాది చదువుతోంది. ఎంతో చురుగ్గా ఉండే అనూషకు హఠాత్తుగా బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. ఆమె ప్రాణం నిలబెట్టేందుకు మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని సోషల్ మీడియా వేదిక ట్విట్టర్(ఎక్స్) ద్వారా మంత్రి నారా లోకేష్‌కు అనూష సహచర విద్యార్థులు, తల్లిదండ్రులు, బంధువులు విజ్ఞప్తి చేశారు. వెంటనే స్పందించిన లోకేష్.. తన టీం ద్వారా అవసరమైన వైద్యసాయం అందించాలని సూచించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న అనూషకు అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు ట్రిపుల్ ఐటీ పూర్వ విద్యార్థిని పద్మజ ఎక్స్ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. ధన్యవాదాలు లోకేష్ అన్న అంటూ నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థులు పోస్ట్‌లు పెడుతూ అభిమానం చాటుకున్నారు. నూజివీడు ట్రిపుల్ ఐటీ విద్యార్థుల పట్ల మంత్రి లోకేష్ చూపిస్తున్న ఆదరాభిమానాలు జీవితంలో మర్చిపోలేం అంటూ ట్విట్టర్‌లో(ఎక్స్) విద్యార్థులు పోస్ట్‌లు పెట్టారు. గతంలో కూడా పలువురు విద్యార్థులకు మంత్రి నారా లోకేష్ బాసటగా నిలిచిన వైనాన్ని విద్యార్థులు గుర్తుకుతెచ్చుకున్నారు. ఆపదలో సాయం చేయడంలో లోకేష్ ఎప్పుడూ ముందు ఉంటారని విద్యార్థులు థ్యాంక్స్ చెబుతున్నారు.

## నెల్లూరులో.. యువకుడిని చితక్కొట్టిన దెయ్యం..!

మొదటి పేజి తరువాయి

నేటి ఆధునిక కాలంలోనూ దెయ్యాలకు సంబంధించిన ఘటనలు ఎన్నో వింటుంటాం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో చనిపోయిన కొందరు వ్యక్తులు పగ తీర్చుకునేందుకు దెయ్యాలుగా వచ్చారనే ప్రచారానికి సంబంధించిన ఘటనల గురించి విన్నాం. ముఖ్యంగా పిల్లలు మారాం చేస్తే దెయ్యం వచ్చి తినేస్తోందంటూ భయపెడుతూ ఉంటారు. చెట్లపై దెయ్యాలు ఉంటుంటాయనే మూఢ నమ్మకాల గురించి విన్నాం. గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి 8 దాటితే ఫలానా దారిలో పోవద్దని పెద్దలు చెబుతుంటారు. ఫలానా ప్రాంతంలో దెయ్యం ఉంటుంది. అటువైపుగా పోవద్దని చెబుతారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం ఈ మూఢనమ్మకాలు కొంచెం తగ్గాయనే చెప్పుకోవాలి. ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతుండటంతో పాటు.. మండల, జిల్లా కేంద్రాలతో అనుసంధానం చేస్తుండటంతో ప్రజల్లో కొంతమేరకు భయాందోళనలు తగ్గుతున్నాయి. అయినప్పటికీ, అక్కడక్కడ దెయ్యాలు తిరుగుతున్నాయనే వార్తలు అప్పుడప్పుడు వినిపిస్తూనే ఉంటాయి. తాజాగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఇలాంటి ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. ప్రస్తుతం ఆ జిల్లాలో దెయ్యం పేరు చెబితే ప్రజలు హడలిపోతున్నారు. ఆ ప్రాంతానికి రాత్రి సమయంలో వెళ్లాలంటే భయపడిపోతున్నారు.

### జొన్నవాడ రోడ్డులో..

నెల్లూరు జిల్లా జొన్నవాడ రోడ్డులో ట్రాన్స్ జెండర్ రూపంలో దెయ్యం తిరుగుతుందనే పుకార్లు జిల్లా మొత్తం వ్యాపించాయి. ఇటీవల ఓ యుడకుడిపై దెయ్యం దాడికి పాల్పడిందని, నెల్లూరులోని ఓ ఆసుపత్రిలో యువకుడు చికిత్స పొందుతున్నాడనే ప్రచారం విస్తృతంగా జరుగుతోంది. అయితే ఇది కేవలం పుకార్లు మాత్రమేనని, ఇందులో ఎలాంటి వాస్తవం లేదని అధికారులు చెబుతున్నారు. కొందరైతే సోషల్ మీడియాలో దెయ్యానికి సంబంధించిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. దీంతో స్థానికులు భయాందోళన చెందడంతో పాటు.. అటుగా వెళ్లాలంటే ఎవరైనా భయపడే పరిస్థితి నెలకొంది. ఈ క్రమంలో సోషల్ మీడియాలో దెయ్యాల పేరిట ఎవరైనా పుకార్లు వ్యాప్తి చేసినా, అసత్య ప్రచారం చేసినా చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు. గతంలోనూ దెయ్యం సంచరిస్తుందనే వార్తలు వచ్చాయి. అయినప్పటికీ ఎక్కడా దెయ్యాలు సంచరిస్తున్నాయడానికి ఆధారాలు లభించకపోవడంతో అధికారులు వీటిని పుకార్లుగానే చూస్తున్నారు.

## రేవతి కుటుంబానికి మైత్రీ మూవీ మేకర్స్ రూ.50 లక్షల ఆర్థిక సాయం

మొదటి పేజి తరువాయి

పుష్ప-2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో గల సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో మృతి చెందిన రేవతి కుటుంబానికి చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. నిర్మాత నవీన్ బాధిత కుటుంబానికి రూ.50 లక్షలు అందజేశారు. సోమవారం నాడు ఆయన బాధిత కుటుంబాన్ని కలిసి చెక్కును అందజేశారు. పుష్ప-2 సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కించింది. ఈ నెల 4న సినిమా ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో రేవతి మృతి చెందారు. ఆమె తనయుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. రేవతి కుటుంబానికి అండగా ఉంటామని నటుడు అల్లు అర్జున్ ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో మైత్రీ మూవీస్ సంస్థ బాధిత కుటుంబానికి రూ.50 లక్షలను అందించింది.

## వైసీపీ హయాంలో మున్సిపల్ నిధులు పక్కదారి పట్టాయని ఆరోపణ

మొదటి పేజి తరువాయి

లేఅవుట్, భవనాలకు సంబంధించి మున్సిపాలిటీకి ఫీజు చెల్లిస్తే అనుమతులు వస్తాయని చెప్పారు. ఆన్ లైన్ లో దరఖాస్తు చేసి అనుమతులు పొందవచ్చని తెలిపారు. ఇతర శాఖల అనుమతులు అవసరం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని పట్టణాల్లో రోడ్లు, వీధి దీపాలు, తాగునీరు, వరదనీరు, ఘన వ్యర్థాల నిర్వహణ తదితర అంశాలపై 15 రోజుల్లో డీపీఆర్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. పాత పన్ను బకాయిల వసూళ్లకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. వైసీపీ హయాంలో మున్సిపల్ నిధులను పక్కదారి పట్టించారని నారాయణ ఆరోపించారు. ప్రస్తుతం పనులు చేపట్టడానికి కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని చెప్పారు. వైజాగ్ లో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆధునిక సాంకేతిక విధానంతో టిడ్కో ఇళ్ల నిర్మాణం చేపడతామని చెప్పారు.

## బీసీ వెల్ఫేర్‌పై సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు

మొదటి పేజి తరువాయి

స్థానిక సంస్థల్లో బీసీలకు తిరిగి 34 శాతం రిజర్వేషన్ల సాధనకు న్యాయపరమైన పోరాటం చేస్తున్నామని అన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. బీసీ హాస్టళ్లలో వసతుల కల్పన, బాలికల హాస్టళ్ల తక్షణ మరమ్మతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. పింఛన్ల తొలగింపు కాదు...పింఛన్ల తనిఖీ జరుగుతుందని సీఎం చంద్రబాబు చెప్పారు. స్కిల్ ఎడ్యుకేషన్ కోసం 104 బీసీ హాస్టళ్లలో ఎస్.ఆర్.శంకరన్ నాలెడ్జ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

### మేయర్, ఎమ్మెల్యే మధ్య మాటల యుద్ధం

### పెట్టుబడులపై సీఎస్ నీరబ్ కుమార్ కీలక చర్చ..

అమరావతి: ఏపీసచివాలయంలో ఎస్ఐపీసీ సమావేశం ఇవాళ(సోమవారం) జరిగింది. సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ(ఎస్ఐపీసీ)సమావేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వివిధ కంపెనీలు, సంస్థల నుంచి వచ్చిన ప్రతిపాదనలపై కమిటీలో చర్చించారు. ఈ ప్రతిపాదనలకు తదుపరి ఆమోదం నిమిత్తం ఎస్ఐపీబీకి సిఫార్సు చేశారు. ఇన్వెస్ట్‌మెంట్ ట్రాకర్ అంశాన్ని అధికారులతో సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ సమీక్షించారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు, ఉపాధి కల్పనా యూనిట్లను పర్యవేక్షించాలని ఆయా శాఖలను సీఎస్ ఆదేశించారు. జిల్లా స్థాయిలో సంబంధిత శాఖాధిపతి సహాయంతో జీఎండీఐసీ, రాష్ట్ర స్థాయిలో శాఖాధిపతులు యూనిట్ల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. 2వేల మందికి ఉపాధి కల్పించే యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి టీసీఎస్ చేసిన ప్రతిపాదనకు ఎస్ఐపీబీకి సిఫార్సు చేశారు. రూ. 65 వేల కోట్లతో వివిధ జిల్లాల్లో 500 యూనిట్ల ఏర్పాటుకు రిలయన్స్ చేసిన ప్రతిపాదనకు కూడా ఎస్ఐపీబీకి సిఫార్సు చేశారు.

## విశాఖ వాసులకు గుడ్ న్యూస్ చెప్పిన కేంద్ర మంత్రి

మొదటి పేజి తరువాయి

కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి ఆలోచిస్తున్నారని పౌర విమానయాన శాఖ మంత్రి కె. రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం సానుకూల ఆలోచనతో ఉందన్నారు. అభద్రతా భావం వద్దంటూ కార్మికులను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సూచించారు. రాష్ట్ర ప్రజల మనోభావాలు, వారి ఆలోచనలకు అనుగుణంగానే కేంద్రం చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. సోమవారం విశాఖపట్నంలో రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశం కోసం ఎక్కడికైనా వెళ్లి పని చేయడానికి ఉత్తరాంధ్ర నుంచి ప్రజలు సిద్ధంగా ఉండటం హర్షించదగ్గ విషయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను ప్రోత్సహిస్తూ యువశక్తిని ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. రోజ్ గారి మేళాల ద్వారా 13 సార్లు.. 7 లక్షల79 వేల మందికి ఉపాధి కల్పించామన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైల్వే జోన్ అంశాన్ని ముందుకు తీసుకెళ్లామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం 50 ఎకరాల స్థలాన్ని సైతం ఇవ్వ లేక పోయిందని మండిపడ్డారు.

### 2024: ఢిల్లీ మద్యం కుంభకోణం.. రాజకీయ ప్రకంపనలు

కేంద్ర, రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చిన తర్వాత రైల్వే జోన్ కార్యరూపం దాలుస్తుందన్నారు. ఇక జూన్ 26వ తేదీ నాటికి భోగాపురం విమానాశ్రయం పూర్తవుతోందని తెలిపారు. భోగాపురం విమానాశ్రయం.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి బాసటగా నిలుస్తోందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషితో టీసీఎస్, లూలు తదితర కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయని మంత్రి రామ్మోహన్ నాయుడు సంతోషం వ్యక్తం చేశారు.

## తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు..

మొదటి పేజి తరువాయి




ఇరువర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది. మరోవైపు మోహన్ బాబు అరెస్ట్ కోసం రాచకొండ పోలీసులు రంగం సిద్ధం చేశారు. ఈనెల 24 వరకు మోహన్ బాబుకు కోర్టు గడువు ఇచ్చిందని రాచకొండ సీపీ సుధీర్ బాబు తెలిపారు. 24 తర్వాత మోహన్‌బాబుకు నోటీసులు ఇస్తామని, చట్టపరమైన చర్యలు ఉంటాయని సీపీ వెల్లడించారు. అయితే నోటీసులు ఇచ్చినప్పటికీ కోర్టుకు హాజరుకాని పక్షంలో తగిన చర్యలు ఉంటాయని పోలీసులు చెబుతున్నారు. విచారణకు రావాల్సిందిగా మోహన్‌బాబుకు పోలీసులు నోటీసులు జారీ చేయనుండగా.. విచారణకు వచ్చేందుకు సమయం కావాలని మోహన్ బాబు కోరే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నోటీసులకు స్పందించని పక్షంలో మోహన్ బాబు అరెస్ట్ ఖాయమని రాచకొండ పోలీసులు చెబుతున్నారు. కాగా.. జన్‌పల్లిలో మంచు మోహన్‌బాబు, మంచు మనోజ్‌కు మధ్య జరిగిన వివాదం నేపథ్యంలో.. ఆ వార్తలను కవరేజ్ చేసేందుకు వచ్చిన ఓ మీడియా ప్రతినిధిపై మోహన్ బాబు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. దీంతో సదరు జర్నలిస్ట్ తీవ్రంగా గాయపడ్డాడు. ఈ దాడి నేపథ్యంలో మోహన్‌బాబుపై పోలీసులు కేసు నమోదు చేయగా.. జర్నలిస్టు సంఘాల ఆందోళనలతో ఆ కేసు కాస్తా హత్యాయత్నం కేసుగా మార్చారు. అనంతరం మోహన్‌బాబు కొన్ని రోజుల పాటు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. పోలీసుల నోటీసులకు కూడా స్పందించలేదు. దాంతో మోహన్‌బాబు పరారయ్యారంటూ మీడియాలో కూడా వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో అజ్ఞాతం వీడి బయటకు వచ్చిన మోహన్ బాబు.. తనకు ఆరోగ్యం సరిగా లేదని.. విశ్రాంతి తీసుకుంటున్నానని, మెడికేషన్‌లో ఉన్నానని పోలీసులకు సమాచారం అందించారు. అలాగే ముందస్తు బెయిల్ పిటిషన్ కోసం మోహన్‌బాబు హైకోర్టును ఆశ్రయించారు. ఇందులో భాగంగా మోహన్ బాబు పిటిషన్‌పై రెండు సార్లు విచారణ జరుగగా నేటికి వాయిదా వేసింది. ఈరోజు విచారణలో భాగంగా ముందస్తు బెయిల్ పిటిషన్‌పై సుదీర్ఘ వాదనలు జరిగాయి. అనంతరం మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో పోలీసుల నోటీసులకు స్పందించని పక్షంలో మోహన్ బాబు అరెస్ట్ తప్పదా... మోహన్ బాబు విషయంలో ఏం జరగబోతోంది అనే ఉత్కంఠ సర్వాత్ర నెలకొంది.

## పుష్ప సినిమాపై సీతక్క హాట్ కామెంట్స్

మొదటి పేజి తరువాయి



అయినా మానవతా దృక్పథం ఉన్న సినిమాలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మతాలు, కులాలు ముఖ్యం కాదని.. మనిషికి ఉండవలసింది మానవత్వమని సీతక్క స్పష్టం చేశారు. మానవత్వం ఉన్న సినిమాలకు ప్రోత్సాహం అందించాలని కేంద్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె సూచించారు. చంకలో బిడ్డ పెట్టుకుని ఒక పేద మహిళపై హక్కులు కోసం పోరాడిన జై భీమ్ సినిమాకు అవార్డు సైతం రాలేదన్నారు. అయితే సినిమాలను మాత్రం తాము గౌరవిస్తామని చెప్పారు.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో ఘరానా మోసం..

మరోవైపు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సోమవారం గాంధీ భవన్‌లో మాట్లాడుతూ.. హీరో అల్లు అర్జున్‌తోపాటు టాలీవుడ్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోపం లేదన్నారు. అయినా అల్లు అర్జున్, సినిమా ఇండస్ట్రీతో తమకు వైరం ఏముంటుందని ఆయన ప్రశ్నించారు. బాధ్యత లేకుండా వ్యవహరించడం వల్లే ఇలా జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. సినిమా హాల్‌కు హీరో, హీరోయిన్ రావడానికి పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదన్నారు. సామాన్యులకు ఇబ్బంది ఎదురవుతోందనే స్పెషల్ షోలు ఇవ్వకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఆయన తెలిపారు. హ్యూమిలేట్ చేస్తున్నారంటూ అల్లు అర్జున్ చెప్పడం తప్పు అని పేర్కొన్నారు. ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదివి ప్రభుత్వాన్ని డ్యామేజ్ చేసే ప్రయత్నం అల్లు అర్జున్ చేశారని వివరించారు. అయినా ఒక మహిళ ప్రాణాలు పోతే ప్రతిపక్షాలకి బాధ్యత ఉండదా? అని ప్రశ్నించారు. అల్లు అర్జున్ నివాసంపై ఎవరో దాడి చేశారని.. కానీ ఆ పని కాంగ్రెస్ పార్టీ నేతలు చేశారనే ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దాడి చేసిన వ్యక్తులు బీఆర్ఎస్ కండువాతో కేటీఆర్ తో ఫోటోలు దిగారని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. టాలీవుడ్‌లో అన్ని సమస్యలు దిల్ రాజుకు తెలుసునన్నారు. అందుకే ఆయనకు కార్పొరేషన్ చైర్మన్ పదవి కేటాయించామని ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి వివరించారు. తొక్కిసలాట ఘటనలో మహిళా చనిపోతే నాయకురాలైన పురంధేశ్వరి కనీసం బాధితురాలి కోసం స్పందించ లేదన్నారు. తాము ఎవరిపై కక్ష సాధింపు చర్యలకు దిగమని ఎంపీ స్పష్టం చేశారు. అయితే ఇమేజ్ పెంచుకోవడానికే కొందరు అల్లు అర్జున్ అంశంపై మాట్లాడుతున్నారంటూ ఆయన కుండబద్దలు కొట్టారు. బీజేపీ హయాంలో అనేక చోట్ల తొక్కిసలాటలు జరిగాయని ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు.

ఫిల్మ్‌నగర్‌ని నెలకొల్పింది కాంగ్రెస్ పార్టీనేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రధానమంత్రి రిలీఫ్ ఫండ్ నుంచి ఒక్క రూపాయి అయినా చనిపోయిన కుటుంబానికి ఇప్పించారా? అంటూ తెలుగు రాష్ట్రాలకు చెందిన బీజేపీ ఎంపీలు బండి సంజయ్, పురందేశ్వరిలను ఈ సందర్భంగా ఆయన సూటిగా ప్రశ్నించారు.

## తప్పు చేసిన వారు తప్పించుకోలేరు..

మొదటి పేజి తరువాయి



జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతాంగానికి అచ్చెన్న శుభాకాంక్షలు తెలిపారు. గత ఐదేళ్లు రైతుకు మద్దతు ధర లేదన్నారు. గత ప్రభుత్వం రైతులకు రూ.1600 కోట్లు బకాయిలు పెట్టిందని.. అవన్నీ తాము వచ్చాక క్లియర్ చేశామని తెలిపారు. ఈ యేడాది పెద్ద ఎత్తున దిగుబడి వచ్చిందన్నారు. రైతు పండించే పంటను కొనుగోలు చేసి నాలుగు గంటల్లో డబ్బులు వేస్తున్నామన్నారు. రైతు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మెకనైజేషన్‌పై ఒక్క రూపాయి పెట్టలేదని విమర్శించారు. వ్యవసాయంలో డ్రోన్లను కూడా వినియోగించుకునే విధంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. వర్షాలకు దెబ్బతిన్న ప్రతి ధాన్యపు గింజా కొంటామని స్పష్టం చేశారు. పల్లె పండగలో భాగంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున రోడ్లు వేస్తున్నామన్నారు. ఐదు సంవత్సరాలు వైసీపీ పాలనలో తమపై అక్రమ కేసులు పెట్టారని.. అధికారం కోల్పోయినా వైసీపీ తీరు మారలేదని మండిపడ్డారు. పలాసలో సుపారీ గ్యాంగ్ ద్వారా నాగరాజును హత్య చేయాలని ఆలోచించటం దారుణమన్నారు. జిల్లాలో గతంలో ఇలాంటి సంస్కృతి ఎప్పుడూ లేదన్నారు. దీని వెనుక సూత్రధారులు ఎవరో తేల్చమని పోలీసులను కోరానని తెలిపారు. తప్పు చేసిన వారు తప్పించుకోలేరు అని మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు.

48 గంటల్లోనే డబ్బులు జమ: మంత్రి పార్థసారధి

అమరావతి: జాతీయ రైతుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి రాష్ట్ర గృహనిర్మాణం,సమాచార పౌర సంబందాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శుభాకాంక్షలు తెలిపారు. ఐదేళ్ల రైతు వ్యతిరేక వైసీపీ ప్రభుత్వంలో రాయితీలు లేక, ఎరువులు అందక, సూక్ష్మ సేద్యం, యంత్ర పరికరాలు దూరమై రైతన్నలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రైతులకు సూక్ష్మ సేద్యం అమలుకు మార్గదర్శకాలు జారీ చేశామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు రాయితీపై వ్యవసాయ సామాగ్రి అందించామని.. సహకార సంఘాల్లో రైతులకు ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచామని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 48 గంటలలోపే ధాన్యం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ అవుతున్నాయని మంత్రి పార్థసారధి వెల్లడించారు.

## అడిగినవాళ్లను అదరగొడుతుండు.. ప్రశ్నిస్తే పగబడుతుండు..

ఏడాదిలో తొమ్మిది మత కల్లోలాలు జరిగాయని.. అసెంబ్లీలో ఆరు గ్యారెంటీల గురించి సీఎం చేతులెత్తేశారన్నారు. నమ్మి ఓట్లేస్తే ప్రజలకు గాడిద గుడ్డు మిగిల్చాడని.. ఏడాది లో రూ 1.25 లక్షల కోట్లు అప్పుచేసి కాంట్రాక్టర్ల కు బిల్లులిచ్చి కమిషన్లు తీసుకున్నాడని మండిపడ్డారు. కొత్త పథకాలు ఏమి ఇయ్యలేదని.. ఉన్న పథకాలు బంద్ పెట్టిండని ఆరోపించారు. రైతు భరోసా ఎప్పుడూ ఇస్తావని.. అడిగితె రెండు గంటల ఉపన్యాసమంతా చెత్త అని విమర్శించారు. ఏడాది పాలనలో రైతుబంధు ఇయ్యలే.. యాసంగి రైతుబంధు ఎప్పుడు ఇస్తావో చెప్పు అని అడిగామన్నారు. రైతులందరికీ ఎకరాకు రూ.15వేల రైతుబంధు ఇవ్వాలన్నారు. రైతులు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు తెచ్చుకుంటున్నారన్నారు. కౌలు రైలును సీఎం మోసం చేశాడని మండిపడ్డారు. సీఎం, మంత్రులకు కో ఆర్డినేషన్ లేదన్నారు.

### కోతలు లేకుండా రైతుబంధు ఇవ్వాలి

ఎకరం లోపు భూమి ఉన్న కూలీలుగా గుర్తించాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తుందన్నారు. ప్రతి కూలీకి ఎలాంటి కోతలు లేకుండా రైతు బంధు ఇవ్వాలని.. తిండి పెట్టె రైతులకు తొండి చేసి రైతుబంధును ఎగ్గొట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను, లీడర్లను నిలదీయాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. కరోనా వచ్చినా కేసీఆర్ రైతుబంధు ఆపలేదన్నారు. రూ.75వేల కోట్ల రైతుబంధు కేసీఆర్ ఇచ్చారన్నారు. సీఎం మెదక్ పర్యటనను స్వాగతిస్తున్నామన్నారు. ఏడుపాయల అమ్మవారి అమ్మవారి దగ్గర ముక్కు నెలకు రాసి ప్రయాచిత్తం చేసుకోవాలని సూచించారు. రుణమాఫీ చేస్తానని మాట తప్పిన రేవంత్ క్షమించమని అడుగాలని.. ముక్కోటి దేవుళ్ల మీద ఒట్టేసి రేవంత్ మాట తప్పిండని విమర్శించారు. మెదక్ జిల్లాలో ఏ ఊరుకైనా వెళ్లి రుణ మాఫీ అయిందా? అని వెళ్లి అడుగుదామని.. రుణమాఫీ అయితే నేను ముక్కు నేలకు రాస్తానన్నారు. ఇవ్వకుంటే నువ్వు రాస్తావా? అంటూ సీఎం రేవంత్‌కు సవాల్ విసిరారు.

### ఏం ముఖం పెట్టుకొని మెదక్‌కు వస్తున్నవ్..

ఏం ముఖం పెట్టుకొని సిగ్గులేకుండా మెదకు వస్తున్నారని సీఎం రేవంత్‌ను హరీశ్‌రావు నిలదీశారు. 2లక్షలపైన ఎక్కువ రుణం ఉన్నవారు డబ్బులు కడితే ఇస్తానని చెప్పి మోసం చేశాడని.. మెదక్ జిల్లాలో ఒక్కరోజే ముగ్గురు రైతులు, ఏడాది పాలనలో నాలుగైదు వందల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ధాన్యం కొనడంలో ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందన్నారు. ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్ముకున్నారని.. వడ్లు కొనడంలో చేతగాని ప్రభుత్వమని కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు ఇంకా డబ్బులు పడలేదన్నారు. మీడియా సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతి రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే కానీ నడిపేది బీజేపీ..

హైదరాబాద్ : రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని, ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ దాన్ని బీజేపీ పార్టీ నడిపిస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తమ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేసు నమోదు చేయడంతో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనని మరోసారి రుజువయ్యిందని స్పష్టం చేశారు. ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి బీజేపీ పెద్దలను కలిసిన తర్వాతే కేటీఆర్ పై ఏసీబీ కేసు నమోదు చేసిందని తెలిపారు. “తొలుత సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో బీజేపీ పెద్దలను కలిశారు. ఆ తర్వాత గవర్నర్ కేసు నమోదుకు అనుమతి ఇచ్చారు. తదనంతరం ఏసీబీ కేసు నమోదు చేసిన మరునాడే ఈడీ కేసు నమోదు చేసింది. దీన్ని బట్టి చూస్తే ఆ రెండు పార్టీలు కలిసే పనిచేస్తున్నట్లు స్పష్టమవుతోంది”. సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రాంతీయ పార్టీలు ఉండకుండా చేయాలన్నది కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి చేస్తున్న కుట్ర అని తెలిపారు. ముఖ్యంగా కేసీఆర్ వంటి బలమైన నాయకులను దెబ్బకొట్టాలని ఆ పార్టీలు ప్రయత్నిస్తున్నాయని, కానీ వాటికి సాధ్యంకాదని తేల్చిచెప్పారు. కక్షసాధింపులో భాగంగానే కేటీఆర్ పై ఏసీబీ, ఈడీ కేసు నమోదు చేశాయని, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నందునే కేటీఆర్‌ను టార్గెట్ చేశారని చెప్పారు.

### ప్రతిపక్షాలపై అటాక్ చేయడమే సీఎం పని

రాష్ట్రంలో ప్రతీకార పాలన సాగుతోందని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రతీకార పాలనకు తెరలేపారని, ప్రతిపక్షాలపై అటాక్ చేయటమే పనిగా సీఎం లక్ష్యంగా పెట్టుకున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు, ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే అల్లు అర్జున్ వ్యవహారాన్ని ప్రభుత్వం తెరమీదికి తీసుకొచ్చిందని అన్నారు.

### ప్రభుత్వం నిర్లక్ష్యంగానే 57 మంది పిల్లలు చనిపోయారు..

తెలంగాణలో 10 శాతం కమిషన్ ప్రభుత్వం నడుస్తుందని అన్నారు. అందరి కోసం కాకుండా.. కొందరి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ప్రాధాన్యతలు పెద్ద వాళ్లపైనే ఉన్నాయని విమర్శించారు. మెఘా కృష్టా రెడ్డి వంటి వారి కంపెనీలకు వేల కోట్ల రూపాయల బిల్లులు చెల్లిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్%ఔ% పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలకు మాత్రం నిధులు విడుదల చేయడం లేదని ఎండగట్టారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా విషాహారం తిని గురుకులాల్లో 57 మంది పిల్లలు చనిపోయారని, వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ కాకపోవడం వల్ల అనేక మంది రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ప్రకటించారు.

### ప్రపంచ బ్యాంక్‌కు తెలంగాణ తాకట్టు..

సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ బ్యాంకుకు తాకట్టుపెడుతున్నా కమ్యునిస్టులు ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ప్రపంచ బ్యాంకు చీకటి చరిత్ర నేపథ్యంలో పదేళ్ల పాటు ఆ బ్యాంకును కేసీఆర్ తెలంగాణకు దూరంగా ఉంచారని పేర్కొన్నారు.

### భూ భారతితో భద్రత ఉండదు..

భూభారతితో భూభద్రత ఉండదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. భూభారతి చట్టం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను నాశనం చేస్తున్నదని అన్నారు. భూభారతి తిరోగమన చర్యగా అభివర్ణించారు. ధరణిపై విషప్రచారం చేశారని, ప్రజలు తిరిగి ధరణి వ్యవస్థనే కావాలని ఉద్యమించే పరిస్థితి వస్తుందని తెలిపారు.

### తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్ర

తెలంగాణ అస్తిత్వాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీసే కుట్ర చేస్తున్నదని, దాన్ని తాము బలంగా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. గ్రామ గ్రామానా ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్టిస్తామని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఒక కొత్త ప్రాజెక్టు కూడా చేపట్టలేదని విమర్శించారు. ఇప్పటికే నడుస్తున్న ప్రాజెక్టులను కూడా పూర్తిచేయని పరిస్థితి కనిపిస్తోందని అన్నారు. ముఖ్యంగా కొద్దిపాటి నిధులు వెచ్చించి మూడు నాలుగు కిలోమీటర్ల మేర పనులు చేపడితే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు ఇప్పటికే నీళ్లు అందేవని వివరించారు. కానీ ప్రాజెక్టును పూర్తి చేయడానికి మాత్రం ప్రభుత్వానికి మనసు రావడంలేదని స్పష్టం చేశారు. పరిమిత నిధులు వెచ్చించడం ద్వారా పూర్తయ్యే ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం విస్మరించడం దారుణం అని అన్నారు.

ఒక్కో మహిళకు రూ. 30 వేలు బాకీ

కేంద్ర ప్రభుత్వం నుంచి పుష్కలంగా నిధులు వస్తున్నాయని ప్రభుత్వమే చెబుతుంది కానీ ఒక పైసా కూడా ప్రజలకు చేరడం లేదని తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అమలు చేయడం లేదని, తద్వారా ఒక మహిళకు ప్రభుత్వం రూ. 30000 బాకీ పడిందని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు పేరిట బస్సుల సంఖ్యను తగ్గించారని, తద్వారా మహిళలే కాకుండా విద్యార్థులు కూడా తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

# శ్రీ చైతన్య సి.బి.ఎస్. సి పాఠశాలలో కిసాన్ దివస్

**శ్రీ చైతన్య యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర రైతు సంఘం నేత వి రంగారెడ్డి**

**పాటలతో పిల్లలను అలరించిన రైతు సి. సుబ్బరాయుడు.**

**రాయలసీమ రైతు కష్టాలను వివరించిన యువరైతు డి సుధాకర్**

రాయచోటి – జనసముద్రం న్యూస్ డిసెంబర్,23 స్థానిక జిల్లా కలెక్టరేట్ సమీపా నగల శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ బో ర్డింగ్ స్కూల్ ఆవరణలో కిసాన్ దివస్ ను కడప డివిజన్ ఎ.జీ.ఎం డి.రమణయ్య ఆదేశాలతో వేడు కగా జరుపుకున్నారు ఈ సందర్భం గా ఆయన రైతులకు శు భాకాంక్షలు తెలియజేశారు.భారత రైతుల జీవి తాలను మెరుగుపరిచేందుకు అనేక ఆధునిక వ్యవసాయ విధానాలను ప్రవేశపెట్టిన రైతు నాయకుడు భారత 5వ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజును ఆయన సేవలకు గుర్తింపుగా కిసాన్ దివ స్ జరుపుకుంటారని ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్ బాషా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో రా ష్ట్ర రైతుసంఘం కార్యవర్గ సభ్యు డు మరియు జిల్లా ప్రధాన కార్య దర్శి వి.రంగారెడ్డి మాట్లాడుతూ రైతుదినోత్సవాన్ని జరుపుకోవాలని ఆదేశించిన శ్రీ చైతన్య యాజమా న్యానికి ఆయన ధన్యవాదాలు తెలి పారు.రాయలసీమలోప్రతి విద్యార్థి కుటుంబము రైతుకుటుంబమే! మనం తింటున్న ప్రతి ధాన్యపు గింజ వెనుక రైతు కష్టమేనన్నారు. మరో సీనియర్ రైతు సి సుబ్బరా



యుడు మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నెముక లాంటివాడని. భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశమని.ఈ విషయం ప్రతి విద్యార్థి గమనించి రైతు కుటుంబాలను గౌరవించాలని అన్నారు.యువ రైతు డి.సుధాకర్ మాట్లాడుతూ రైతుగా గర్విస్తున్నానన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కళా భారతి వైస్ ప్రిన్సిపాల్ జీవానందం డీన్.శివప్రసాద్,ఇన్చార్జి నర్సింహులు పాల్గొన్నారు.

# వల్లూరి ఫౌండేషన్ వారిచే "భారత్ విభూషణ్" పురస్కార్ అవార్డు అందుకున్న భవిరిశెట్టి రామారావు





జనసముద్రంన్యూస్, డిసెంబర్ 22.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి కి చెందిన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భవిరిశెట్టి రామారావు హైదరాబాదు రవీంద్ర భారతిలో జరిగిన జి.సీ.ఎస్ వల్లూరి ఫౌండేషన్ వారు నిర్వహించిన అవార్డుల పురస్కార కార్యక్రమంలో తెలంగాణ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం కోదండరాం, పీఎఫ్ సిసి చైర్మన్ పి. రామకృష్ణ గౌడ్, మాజీ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ ఎస్.వేణుగోపాల చారి, డి. శర్మ, సినీ ఆర్టిస్ట్ మాణిక్, మల్కాజ్గిరి కోర్టు జడ్జి డాక్టర్ బి. మధుసూదన్, సభాధ్యక్షులు నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ విఆర్. శ్రీనివాస్ రాజు చేతుల మీదుగా "భారత్ విభూషణ్" పురస్కార్ అవార్డు అందుకోవటం జరిగినది. 2024 లో చేసిన సేవా కార్యక్రమాలు శ్రీ వాసవి సేవా చలివేంద్రం, శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ, వాసవి క్లబ్ లో చేసిన సేవా కార్యక్రమాలు, జర్నలిస్టుగా చేసిన కార్యక్రమాలు గుర్తించి బెస్ట్ రిపోర్టర్ మరియు బెస్ట్ సోషల్ యాక్టివిస్ట్ గా గుర్తించి తెలంగాణ రాష్ట్ర పెద్దల చేతులు మీదుగా "భారత్ విభూషణ్" పురస్కార్ అవార్డును అన్నప్రసాద కమిటీ కన్వీనర్ భవిరిశెట్టి రామారావు ధర్మపత్ని సీతామహాలక్ష్మి అందుకోవటం జరిగినది. ఇది చాలా సంతోషదాయకమని, వల్లూరి ఫౌండేషన్ వారు నేను చేసే సేవా కార్యక్రమాలను గుర్తించి అవార్డు అందించడం జరిగినది. ఈ అవార్డు రావడానికి, నేను చేసే సేవా కార్యక్రమాలకు సహకరించిన దాతలకు రాష్ట్ర ఆర్యవైశ్య నాయకులు భవిరిశెట్టి రామారావు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే దీనికి సహకరించిన అందరికీ ధన్యవాదములు తెలిపారు.

# యుద్ధ నివారణకు ప్రతి ఒక్కరు శాంతియుత పోరాటం చేయాలి

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 23:–మన దేశం శాంతియుత దేశమని యుద్ధ నివారణకు ప్రతి ఒక్కరూ కుల మతాలకతీతంగా శాంతియుత పోరాటం చేయాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటి పట్టణంలోని జూనియర్ కళాశాల గౌడ్ నందు సేవ్ ఎర్త్ నో వార్ (యుద్ధం వద్దు శాంతి ముద్దు) అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.... యుద్ధం వల్ల అనేక అనర్థాలు జరుగుతాయని మన దేశం శాంతి శ్యామ రష్యానికి నిలయం లాంటిదని ప్రతి ఒక్కరూ ఎలాంటి విపత్తు జరిగిన శాంతియుత వాతావరణం లో ఎదుర్కోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. 1947 సంవత్సరంలో మహాత్మాగాంధీ గారి హయాం నుంచి మనం శాంతియుత మార్గంలో నడుచుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నో దేశాలలో యుద్ధాలు జరిగి ప్రాణ ఆస్తి నష్టాలు జరిగినప్పటికీ మనదేశంలో ఎటువంటి విపత్తులు జరగకుండా శాంతియుత మార్గంలో నడవడం జరుగుతుందన్నారు. ఇతర దేశాలు మన దేశానికి దండయాత్ర చేసేందుకు వచ్చినప్పటికీ శాంతియుత మార్గంలోనే వాటిని ఎదుర్కోవడం జరుగుతోందన్నారు.మనదేశంలో ఎటువంటి యుద్ధాలు జరగకుండా ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పాలని రాయచోటి ప్రాంతం నుంచి సేవ్ ఎర్త్ నో వార్ అనే కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు.అన్ని జిల్లాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రపంచానికి శాంతి సందేశాన్ని పంపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఇప్పటినుంచే క్రమశిక్షణ మార్గంలో నడిచి మంచి భావి భారత పౌరులుగా ఎదగాలన్నారు. యుద్దల వల్ల జరిగే అనర్థాల గురించి ప్రతి ఒక్కరు తెలుసుకొని శాంతియుత మార్గంలో నడిచేందుకు కృషి చేయాలన్నారు.




అనంతరం మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ... భారతదేశంలో ప్రతి ఒక్కరూ కుల మతాలకతీతంగా శాంతియుత పోరాటం చేయడం వల్ల ఎటువంటి సంఘటనలు జరగకుండా నివారించవచ్చునన్నారు.రాయచోటి పట్టణంలో సేవ్ ఎర్త్ నో వార్ అనే కార్యక్రమం నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. అన్నమయ్య నూతన జిల్లాలో ఇలాంటి మంచి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకు రావాల న్నారు. ఈ సందర్భంగా జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నుంచి ఎస్ఎన్ కాలనీ శివాలయం వరకు విద్యార్థిని విద్యార్థులచే యుద్ధం వద్దు శాంతి ముద్దు అనే నినాదాలతో భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాల విద్యార్థుల విద్యార్థులు, లైన్స్ క్లబ్ సభ్యులు పట్టణపుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి





జనసముద్రం న్యూస్ డిసెంబర్ 23, పల్నాడు జిల్లా, నరసరావుపేట.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వి.వి ప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని గాంధీ పార్క్ ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం జీవో కాపీలు దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా గత 26 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్నటువంటి రైతు నాయకుడు దల్లేవాలు ప్రాణాలు కాపాడాలని, ఢిల్లీకి పాదయాత్ర చేస్తున్న రైతులపై అణచివేతను ఆపాలని, అక్రమంగా నిర్బంధించిన నోయిడా గ్రేటర్ నోయిడా రైతులందరినీ లక్సర్ జైలు నుండి తక్షణమే విడుదల చేయాలని, జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని, కేరళ తరహాలో రుణమాఫీ చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ద్వారా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కి లేఖ పంపడం జరిగింది. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు అధ్యక్షతన జరిగిన నిరసన కార్యక్రమంలో కె.వి.వి ప్రసాద్ మాట్లాడుతూ 13 నెలలు పోరాటంతో కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలు ఉపసంహరించుకుంటున్నామని చెప్పిన వారు, నేడు దొడ్డిదారిన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం పేరుతో వ్యవసాయం మొత్తాన్ని కార్పొరేట్లకు అప్పజెప్పే దానికోసం ప్రయత్నం చేయడం రైతులను వంచించటమేనని విమర్శించారు. అదేవిధంగా ఆహార సబ్సిడీ పై నగదు బదిలీని ప్రోత్సహించడం, ఆహార భద్రత దెబ్బతీయటంలో భాగంగా ఎఫ్ సి ఐ ని నిర్వీర్యం చేయటం, ఆహార సబ్సిడీని, ఎరువులు సబ్సిడీని గత మూడు సంవత్సరాలుగా తగ్గిస్తూ రావటం వ్యవసాయం పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని విమర్శించారు. కావున రైతాంగం ఐక్యంగా నిలబడి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జాతీయ మార్కెట్ విధానాన్ని వెనక్కి తీసుకునే వరకు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు .కౌలు రైతు సంఘ రాష్ట్ర అధ్యక్షులు వై. రాధాకృష్ణ మాట్లాడుతూ గత రైతాంగ పోరాట సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏవీ అమలు జరపకుండా, నేడు వ్యవసాయ మార్కెట్ల ను దెబ్బతీసి కార్పొరేట్లకు అప్పజెప్పే దానిలో భాగంగా ఈ విధానాన్ని తీసుకురావడం సరైంది కాదన్నారు. ఇప్పటికైనా స్వామినాథన్ సిఫారసులు ప్రకారం గిట్టుబాటు ధరల చట్టం చేయాలని, మరియు కేరళ తరహాలో రుణమాఫీ చట్టం చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే మరోసారి రైతాంగం ఢిల్లీ తరహా పోరాటం నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఆల్ ఇండియా కిసాన్ మహాజనసభ రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు భారతదేశంలో వ్యవసాయాన్ని కబళించడానికి పూనుకొంటుందని, దానికి పూర్తిస్థాయిలో కేంద్ర ప్రభుత్వం వత్తాసు పలకటం సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన డిమాండ్లు పరిష్కారం చేసే దానికోసం కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు రెడ్ భాషా మాట్లాడుతూ డిసెంబర్ 9, 2021 నాడు కేంద్ర ప్రభుత్వం రైతు సంఘాలకు ఇచ్చిన హామీలు అమలు జరిపే దానికోసం వెంటనే రైతులతో చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. పిడిఎం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీయాలని చూసే కేంద్ర ప్రభుత్వ చర్యలను రైతాంగం ఐక్యంగా ఎదుర్కోవాలని, వీరికి పూర్తి స్థాయిలో మద్దతు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఉలవపూడి రాము, అధ్యక్షులు గుంటుపల్లి బాలకృష్ణ , లక్షాధికారి నల్లపాటి రామారావు, వలి, సైదా, హరిబాబు, బోసు తదితరులు పాల్గొన్నారు.



# ఉన్నం వారి వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులను ఆశీర్వదించిన చిరుమామిళ్ళ

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 23 కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో వెంకటేశ్వర స్వామి కళ్యాణం మండపంలో ఉన్నం వారి వివాహ వేడుక జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ చిరుమామిళ్ళ మధుబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉర్దూ పాఠశాలపై ఉన్న కరెంటు తీగలను వెంటనే తొలగించాలి

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి**

చిన్నమండెం, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 23:–చిన్నమండెం మండలంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల పైన ఉన్న కరెంటు తీగలను వెంటనే తొలగించాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విద్యుత్ అధికారులకు సూచించారు. సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చిన్నమండెం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు ఉర్దూ పాఠశాలలోని విద్యార్థులతో వారి యొక్క సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడి ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉర్దూ పాఠశాల పైన కరెంటు తీగలు వెళ్తున్నాయని ఈ కరెంటు తీగల వల్ల విద్యార్థులకు ప్రమాదం జరిగే అవకాశం ఉందని మంత్రికి తెలిపారు. దీంతో మంత్రి వెంటనే విద్యుత్ అధికారులకు ఫోన్ చేసి కరెంటు తీగలను వెంటనే తొలగించాలని వారికి సూచించారు.



# రెడ్డి నాయక్ ను పరామర్శించిన మంత్రి మండిపల్లి

**- ఎం ఎన్ ఆర్ ఎం ట్రస్టు ద్వారా రెడ్డి నాయక్ కు ఆర్థిక సహాయం అందజేసిన మంత్రి**

రామాపురం, జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23:–

రామాపురం మండలం, కురవపల్లికి చెందినరెడ్డి నాయక్ కు ప్రమాదం జరిగి బెడ్ రెస్ట్ తీసుకుంటున్న సందర్భంగా సోమవారం రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎం ఎన్ ఆర్ ఎం ట్రస్ట్ ద్వారా రెడ్డి నాయక్ కు ఆర్థిక సహాయం అందజేశారు. దీంతో రెడ్డి నాయక్ కుటుంబ సభ్యులు మంత్రివర్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జూలకంటి ఆదేశాల మేరకు అందరూ టీడీపీ పార్టీ సభ్యత్వం తీసుకోవాలి : కొమెర



జనసముద్రం న్యూస్, మాచర్ల, డిసెంబర్ 23. మాచర్ల నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ మాచర్ల నియోజకవర్గ శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి పార్టీ సభ్యత్వం తీసుకో వాల్సిందిగా మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు దుర్గారావు తెలియజేశారు.



# నాలుగో వార్డ్ లో మున్సిపాలిటీ ట్యాంకర్ ద్వారా వాటర్ సప్లై చేసిన కొమెర శివ

జనసముద్రం న్యూస్,మాచర్ల, డిసెంబర్ 23.పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని నాలుగో వార్డ్ లో కొన్ని రోజులుగా నీటి సమస్య తలెత్తింది. విషయం తెలిసిన తెలుగు యువత జిల్లా కార్యదర్శి కొమెర శివ తానే స్వయంగా దగ్గరుండి మున్సిపాలిటీ ట్యాంకర్ ద్వారా ఆ వార్డులోని ప్రజలకు నీటిని అందించి నీటి సమస్యను తీర్చడం జరిగింది. అందుకుగాను అవార్డు ప్రజలు కొమెర శివ కి కృతజ్ఞతలు తెలియజేశారు

## రామావత్ శంకర్ నాయక్ సేవలను గుర్తించి రెండోసారి "నంది సేవ"అవార్డు అందజేత

జనసముద్రం న్యూస్, డిసెంబర్ 23.





65వ అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బాబు జగ్జీవన్ రావు భవన్ అన్నమయ్య సర్కిల్ తిరుపతిలో సెంటర్ ఫైర్ ద డెవలప్మెంట్ ఆఫ్ డిజేబుల్ సొసైటీ వారు రామవత్ శంకర్ నాయక్ సేవా కార్యక్రమాలను గుర్తించి వారికి రెండవ సారి నంది సేవ అవార్డును అందించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ, రెండవసారి నంది సేవ గ్రహీతగా తమ సేవా కార్యక్రమాలను గుర్తించి పురస్కారం అందించిన తిరుపతి బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడంలో తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన వెల్లడించారు.



## మానవత్వం చాటుకున్న దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23 ద్వారకాతిరుమల మండలం ద్వారకా తిరుమల చిన్న వెంకన్న దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది మానవత్వం చాటుకున్నారు. అనారోగ్యం తో మరణించిన సెక్యూరిటీ గార్డు కుటుంబానికి 35 వేల ఆర్థిక సహాయం అందించారు. కామవరపుకోట గ్రామస్తులు శివరామకృష్ణ తన పొట్టకూడి కోసం దేవస్థానంలో సెక్యూరిటీ సిబ్బంది గా పని చేస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాన్ని ఆదుకోవడానికి ద్వారకాతిరుమల దేవ స్థానం సెక్యూరిటీ సిబ్బంది మానవత్వంతో 35 వేలు రూపాయలు కుటుంబ సభ్యులికి అందచేసి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.



## యాగంటి పెద్ద రామయ్య పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్న చిరుమామిళ్ళ

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 23.

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం దుర్గి లో మాజీ సర్పంచ్ అయిన యాగంటి పెదరామయ్య పెద్దకర్మ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు పాల్గొన్నారు. ఆయనతోపాటు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, టీడీపీ నాయకులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు, కజ్జం సైదయ్య మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన శివాజీ



జనసముద్రం న్యూస్, డిసెంబర్ 23.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని శ్రీరాంపురం తండా గ్రామానికి చెందిన ఎస్టీ సెల్ అధ్యక్షులు దేశావత్ మల్లయ్య నాయక్ కుమారుడు దేశావత్ శివాజీ నాయక్ మండలంలోని రైతులు అందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా శివాజీ మాట్లాడుతూ దేశ ప్రజల ఆకలి తీర్చేందుకు నిరంతరం అష్ట నష్టాలు ఎదుర్కొంటూ పుడమి తల్లి సేవలో ఉండే రైతే నిజమైన రారాజు అని అన్నారు. అలాగే దేశానికి రైతు వెన్నుముక లాంటి వాడని, ఎండనక, వాన అనక కష్టపడే నిజమైన సేవకుడు రైతు అని జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శివాజీ గుర్తు చేశారు.



## అష్టసిద్దులు ప్రాప్తించేందుకు అనఘాదేవి దత్తాత్రేయ వ్రతం

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 23 ( పామిడి ) స్థానిక పామిడి పట్టణంలో వెలసిన దత్తాత్రేయ ఆలయంలో దత్తాత్రేయ వ్రతం చేస్తే అన్ని శుభములు జరుగునని పురోహితుడు అమరేంద్ర నాథ శర్మ తెలిపారు.మార్గశిర మాసం బహుళ అష్టమి సందర్భంగా ఈవ్రతం భక్తులు ఆచరించారు. అవధూత దత్త పీఠం.వారి దత్తపాదుక క్షేత్రంలో ఈ వ్రతం భక్తులు ఆచరించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద సేవ గావించారు. అనఘాదేవి దత్తాత్రేయ స్వాములను కలశాలలో అవాహన చేసి పూజలు ప్రారంభించారు. స్వర్గీయ జ్ఞానమూర్తి ఈ పాదుక క్షేత్రాన్ని పీఠం అనుమతి పొందారు.

# భార్గవ్ రామ్ పుట్టినరోజు సందర్భంగా మహోన్నత అన్నదానం



కాశీనగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్బీ డిసెంబర్ 23ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం సాదువారిపల్లె గ్రామ వాస్తవ్యులు మన్నూరు లక్ష్మీదేవి, మన్నూరు నాగరాజు, దంపతుల ముద్దుల తనయుడు మన్నూరు భార్గవ్ రామ్ పుట్టినరోజు సందర్భంగా భార్గవ్ రామ్ పెద్దనాన్న, పెద్దమ్మ, చిన్నయ్య వెంకటలక్ష్మి ల ఆధ్వర్యంలో జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య ఆధ్వర్యంలో భార్గవ్ రామ్ తల్లిదండ్రులు మన్నూరు లక్ష్మీదేవి మన్నూరు నాగరాజు లుసోదరి లహరి, అవ్వ తాతలు యల్లమ్మ సుబ్బరాయుడులు , పెద్దమ్మ పెద్దనాన్న వెంకట లక్ష్మమ్మ, చిన్నయ్య లు మరియు వెంకట లక్ష్మమ్మ, చిన్నయ్య ల వీరి కుమారులు మరియు కుమార్తెలు తనుష్, ప్రవీణ్ కుమార్, కార్తికేయ మొదలైన వారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్న సమర్పణ ఆలయం (నిత్య అన్నదాన ఆశ్రమం)సందర్శించి మధ్యాహ్నం 12:30 నుండి 3:00 గంటల భార్గవ్ రామ్ చేతుల మీదుగా మరియు వారి తల్లిదండ్రుల చేతుల మీదుగా వారి పెద్దమ్మ పెద్దనాన్న చేతుల మీదుగా ఎంతోమంది ఆకలి తీర్చున భార్గవ్ రామ్ పుట్టినరోజు వేడుకలను జీవనజ్యోతి ఆనంద నిలయం నందు మహోన్నత అన్నదాన కార్యక్రమం జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ %ు% జె డి యు ఎస్ ,జాతియ అధ్యక్షులు %ు% ఏ పీ పి టి డి డి ఏ రాష్ట్ర అధ్యక్షులు పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య



అన్నదాన ఆశ్రమంలో ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ భార్గవ్ రామ్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఎంతోమంది పేదల ఆకలి తీర్చాలని ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు ప్రత్యేక ఆశీర్వాదాలు ముక్కోటి దేవతల ద్వారా అందించారు ఇలాగే జీవనజ్యోతి ఆనంద నిలయం నందు అన్నదానం జరిపించవలసిన దాతలు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించవలెనని చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి తెలిపారు 9703105755, 90300 68619, 8501005384, 7893603901, 9440883354, 9390939675

# ఇంద్ర పాలనగర వాసికి అరుదైన సత్కారం

**జానపద కళాకారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చిన్నపాక సంజయ్ కుమార్ కు నగదు పురస్కార సత్కార సన్మానం**

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:–తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ,యువ కళావాహిని,తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సారిపల్లి కొండలరావు సౌజన్యలతో ఇంద్రపాల నగర్ నివాసి తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు చిన్నపాక సంజయ్ కుమార్ కు రవీంద్రభారతిలో సోమవారం సాయంత్రం నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా సారిపల్లి కొండలరావు,సభ ప్రారంభకులు డాక్టర్ కె.వి.రమణాచారి రిటైర్డ్ ఐఏఎస్,తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం గౌరవాధ్యక్షులు,గౌరవ అతిథులుగా డాక్టర్ అలేఖ్య పుంజాల సంగీత నాటక అకాడమీ చైర్మన్,డాక్టర్ వెన్నెల సంస్కృతిక సారధి చైర్మన్,దైవజ్ఞ శర్మ ,వంగ శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు,సుంచు లింగన్న తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి,లంక లక్ష్మీనారాయణ యువ కళావాహిని అధ్యక్షులు, విజయశ్రీ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం మహిళ అధ్యక్షురాలు, కవిత,తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి లతోపాటు రాష్ట్ర కార్యదర్శులు 33 జిల్లాల అధ్యక్ష



కార్యదర్శులు పాల్గొన్నారు.నగదు పురస్కార అవార్డు గ్రహీత తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం యాదాద్రి జిల్లా అధ్యక్షులు చిన్నపాక సంజయ్ కుమార్ మాట్లాడుతూ..ఈ అరుదైన సత్కారంతో సత్కరించిన 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులకు జానపద కళాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటూ ముందుకు నడిపిస్తున్న తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం వంగ శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి లింగన్నకు రాష్ట్ర కమిటీకి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు : వ్యవసాయ శాఖ ఎ.ఓ లక్ష్మారెడ్డి

జనసముద్రం న్యూస్ మాచర్ల డిసెంబర్ 23. ప్రభుత్వం రైతుల నుండి నేరుగా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తుందని దళారులను రైతులు ఆశ్రయించవద్దని వ్యవసాయశాఖ ఎఓ లక్ష్మారెడ్డి వివరించారు. ధాన్యం పండించిన పలు గ్రామాలలో రైతులతో నేరుగా ఆయన సమావేశాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రభుత్వం ధాన్యం క్వింటాలు రూ2,320 తో పాటు గోనె సంచులు, రవాణా ఖర్చులు కూడ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రైతులకు ఎలాంటి ఆలస్యం లేకుండా వారి ఖాతాలల్లో డబ్బులు జమ చేస్తున్నట్లు వివరించారు. ధాన్యం పండించిన రైతులు తమ ఆధార్ నెంబరుతో రైతు సేవా కేంద్రాల వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోని శాంపిల్స్ అందజేయాలన్నారు. ధాన్యం పండించిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.




## అంతా నా ఇష్టం అన్నట్టు ప్రవర్తిస్తున్న చిట్వేల్ సబ్ రిజిస్టర్

చిట్వేల్ ,డిసెంబర్ 23,జనసముద్రం న్యూస్,అన్నమయ్య జిల్లా :చిట్వేలి మండలం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనులు నిమిత్తం వస్తున్నా ప్రజలకి సరైన వసతులు అక్కడ లేక చాలా ఇబ్బంది పడుతున్నారు ముఖ్యంగా కోడూరు పెనగలూరు మండలాల సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు మరి ముఖ్యంగామహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు సబ్ రిజిస్టర్ కార్యాలయ అనుబంధంగా స్టాంపులు పంపిణీ చేసే వెండర్లు కార్యాలయ ఉన్నంతవరకు అందుబాటులో ఉంటే ప్రజలకు ఇబ్బందికరంగా ఉండదు వారు ఖచ్చితమైన టైమును పాటించడం లేదని అందువల్ల ప్రజలకు ఇబ్బంది కరంగా ఉంది అని ప్రజలు చర్చించుకుంటున్నారు అలాగే ఈ స్టాంపులు అందుబాటులో ఉండవలసిన సెంటర్లలో లభించక పోవడం నాన్ జ్యుడీషియల్ స్టాంపులు కోడూరు రాజంపేట ప్రాంతాలలో లభ్యమ వుతూ చిట్వేలులో మాత్రమే లభ్యం కాకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది కార్యాలయం లో పని నిమిత్తం వచ్చేటటువంటి వ్యక్తులకు సరైన మరుగు దొడ్ల సౌకర్యం లేక తీవ్రఇ సౌకర్యంగా ఉందని తక్షణమే ప్రభుత్వం స్పందించి మరుగుదొడ్ల సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తే సౌకర్యవంతంగా ఉంటుందని ప్రజలు కోరుకుంటున్నారు చిట్వేలి మండలంలో స్వచ్ఛంద సంస్థలు దాతలు సమాజ సేవకులు అయినా అక్కడ సౌకర్యాల కల్పనలో చొరవ చూపిస్తే ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా సౌకర్యవంతంగా ఉంటుందని తక్షణమే ఆ దిశగా ఆలోచన చేయాలని ప్రజల విజ్ఞప్తి చేస్తున్నారు



## వాసవీ సేవాదళ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న కంభంపాటి

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 23.పల్నాడు జిల్లా చిలకలూరిపేట ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో వాసవి సేవాదళ్ నూతన ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ టిడిపి యువ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనను చిలకలూరిపేట ఆర్యవైశ్య సంఘం వారు శాలువా సత్కరించారు. క్రమంలో పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.







## కిశోర వికాసం బాలిక భవిష్యత్తు అందరి బాధ్యత

చిట్వేల్ ,డిసెంబర్ 23 ,జనసముద్రంన్యూస్:అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం సిడిపిఓ నిర్మలా జ్యోతి అధ్యక్షతన ఎంపీడీవో ఆఫీస్ సభ భవనంలో కిషోర్ బాలికల సంరక్షణ చర్యలపై వారి తల్లిదండ్రులకు కల్పించవలసిన అవగాహన శిక్షణా కార్యక్రమం జరిగింది ఈ సదస్సులో సిడిపిఓ మాట్లాడుతూ 11 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల బాలికలకు వారి శరీరంలో వచ్చే మార్పులకు పైన ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి ఆ టైములో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే వారికి కలిగే ఇబ్బందులపై ఆమె మాట్లాడారు సరైన పౌష్టికాహారం కచ్చితంగా వారికి అందించాలి అలాగే ఎలాంటి పరిస్థితుల్లో ఆ వయసులో వివాహాలు చేయకూడదు అలా చేయడం వల్ల వారి జీవన విధానంపై తీవ్రమైన ప్రభావం చూపుతుందని కచ్చితంగా వారు తీసుకోవలసిన పౌష్టికాహారం సమృద్ధిగా ఉండాలి వివాహాలు చేయడం వలన వారికి అవసరమైనఆహారం లభ్యం కాక తిరిగి వారికి పుట్టబోయే పిల్లలకు కూడా సరైన పౌష్టికాహారం లభ్యం కాక ఆరోగ్యపరంగా అనేక సమస్యలతో పాటురక్తహీనత మొదలైనటువంటి వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉంది కిశోర బాలికలకు బంగారు భవిష్యత్తు పునాదికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలన్నారు బాల్య వివాహాలు జరిగిన సరైన పౌష్టికాకరం లేకపోయినా చాలాప్రమాదం ఉందని కచ్చితంగా తల్లిదండ్రులు ఆ వయసులో జాగ్రత్తలు పాటించాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో ఎంఈవోలు కోదండ నాయుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ కిషోర్ బాలికలకు అవసరమైన జ్ఞానాన్ని ఆత్మవిశ్వాసాన్ని అందించి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని అన్నారు ఈ కార్యక్రమంలోడిప్యూటీ తాసిల్దార్ ఏపీఎం చంద్రకళఐసిడిఎస్ సూపర్వైజర్లు వసుంధర అమ్మ సురేఖ వాణి విజయ్ కుమారి హెల్త్ సూపర్వైజర్ఇస్మాయిల్ భాష తదితరులు పాల్గొన్నారు

# చిరస్మరణీయుడు తమ్మారపు భద్రయ్య.

**-సిపిఐ శత వసంత ఆవిర్భావ సంబుర సభను జయప్రదం చేయండి.**

**-సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు**

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 23 :- తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, అమరజీవి తమ్మారపు భద్రయ్య చిరస్మరణీయుడని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు అన్నారు. మండలంలోని గోవిందాపురం(ఎల్) గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు తమ్మారపు భద్రయ్య 11వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందరావు మాట్లాడుతూ తమ్మారపు భద్రయ్య అనేక కమ్యూనిస్టు ఉద్యమ పోరాటాల్లో కీలక భూమిక పోషించరని అన్నారు. సోదరుడు సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శిగా తమ్మారపు గోవిందు నాడు అనేక పోరాటాలు నిర్వహించారని, ఆయన అడుగుజాడల్లో భద్రయ్య పనిచేశారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన సమయంలో రహస్య జీవితాన్ని గడిపిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. గోవిందాపురం (ఎల్) భద్రయ్యను ఎన్నటికి మరువదని, ఆయన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోని కమ్యూనిస్టు పార్టీలలో పనిచేయాలని సూచించారు. డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే శత జయంతి వేడుకలను సిపిఐ శ్రేణులు, సానుభూతిపరులు పెద్ద ఎత్తున్న



పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు తమ్మారపు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల సహాయ కార్య దర్శి ఆకెన, టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## పాస్టర్లకు నూతన వస్త్రాల బహుకరుణ

జనసముద్రం న్యూస్ రెంటచింతల డిసెంబర్ 23.క్రిస్మస్,నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని మండలంలోని 100 పాస్టర్లకు మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి సొంతఖర్చులతో వస్త్రాలను పంపిణీ చేయడం సంతోసించవలసిన విషయమని మాజీ వైస్ ఎంపిపి గొంటు సుమంత్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా సుమంత్ మాట్లాడుతూ ఏసు ప్రభువు లోకాన్ని ఉద్ధరించడానికి అవతరించారని, క్రీస్తు జన్మదినం అందరికీ పవిత్రమని పేర్కొన్నారు. అందరూ క్షమాగుణం, సేవా భావం, మానవత్వం కలిగి ఉండి క్రీస్తు మార్గంలో జీవించాలని ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, టౌన్ టిడిపి అధ్యక్షుడు మూలి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ, మున్నా ప్రభురాజు, మామిడి రవి, దానయ్య, జ్ఞానయ్య, సామేలు తదితరులు పాల్గొన్నారు.




## పదిలో రాష్ట్ర స్థాయి ర్యాంకు లకు కృషిచేసిన ఉపాధ్యాయు లకు సన్మానం

రాయచోటి - జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్,23

ఉపాధ్యాయుల కృషి అభినందనీయం ఎ.జి.యం దేరంగుల.రమణయ్య స్థానిక ఎన్జీవో కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి విద్యా ర్థుల బోధనా సిబ్బందిని కడప డివిజన్ ఏ.జీ.ఎం డి.రమణయ్య ఘనంగా సన్మానించారు.పదిలో 2023-24 విద్యా సంవత్సరం రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యా యులకు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్ర మంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈసంద ర్భంగా ఆయ న మాట్లాడుతూ మారుమూల ప్రాం తమైన రాయచోటి విద్యార్థులు రాష్ట్ర ర్యాంకులు సాధిం చడం అద్భుతంగా ఆయన అభిప్రాయ పడ్డారు.ఇంతటి విజయం వెనుక విద్యార్థుల శ్రమతోబాటు ఉపా ధ్యాయుల కృషి అభినంద నీయ మని 600 మార్కులకు గాను 596 మార్కులు సాధించడం అంటే మామూలు విషయం కాదని ఆయనన్నారు.ప్రతి సబ్జెక్టులో నూటికి నూరు మార్కులు సాధించ డం అరుదైన విజయమని అన్నా రు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సంచాలకులు పి.మహబూబ్ బాషా మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎంత ప్రతిభ ఉన్నప్పటికీ ఉపాధ్యాయుల కృషి లేనిదే ఇలాంటి అత్యుత్తమ విజయాలు సాధించడం అసాధ్య మన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగనరేంద్ర కోఆర్డినేటర్ కుటుంబరావు డీన్ అల్లాబక్షు ఇన్ చార్జిలు హరీష్,వరప్రసాద్ ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ మధుమనోహర్ ఆరిఫుల్లా దేవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి పడిపూజ లో పాల్గొన్న వేముల రాజు గౌడ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్ 23)జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపాలిటీ ఘనాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల రాజు గౌడ్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామానికి చెందిన పొగాకు శ్రీనివాస్ గురుస్వామి నివాసం వద్ద నిర్వహించిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొని శ్రీనివాస్ గురుస్వామిని శాలువాతో సన్మానించడం జరిగింది.వారితోపాటు సురేష్ రెడ్డి లింగం పాల్గొనడం జరిగింది.



## విద్యుత్ ను పొదుపుచేయండి

లక్కీరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 23

లక్కిరెడ్డిపల్లె ఎలక్ట్రిసిటీ సబ్ డివిజన్ ఆఫీసు నందు విద్యుత్ పొదుపు వారోత్సవాల ముగింపు సందర్భంగా సబ్ డివిజన్ ఆఫీసులో వివిధ రకముల పూల మరియు పండ్ల మొక్కలను విద్యుత్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగ ముని స్వామి గారు నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో వీరబల్లి లైన్మెన్ వేణు సబ్ డివిజన్ ఆఫీస్ స్టాఫ్ అయినా బాబ్జాన్ , గిరి నరసింహ , వీరబల్లి లైన్మెన్ వేణు స్పాట్ బిల్డింగ్ కాంట్రాక్టర్ భాష మరియు వేణు బాబ్జాన్ మొదలగువారు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఈ యుగంధర్ గారి సందేశాన్ని సోలారైజేషన్ సోలార్ రూట్ ఆఫ్ అప్లికేషన్ యొక్క పురోగతిని డీఈ ఈ పర్యవేక్షించారు.

## కంగ్టి లో వృద్ధుడు హాలిగే లాలప్పా పై ఊర పంది దాడి తీవ్ర గాయాలు



కంగ్టి ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23 సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల కేంద్రంలో సోమవారం నాడు ఎస్సీ కాలనికి చెందిన హలిగే లాలప్ప వయసు 70 తన ఇంటి దగ్గర సందిలో మూత్ర విసర్జనకు వెళ్లగా అక్కడే ఉన్న ఊర పంది దాడి చేసింది. ఈ దాడిలో వృద్ధుడి కి తీవ్రంగా గాయపడ్డాడు.దీంతో అరుపులు విన్న కొడుకు తేరుకొని పందిని వెళ్లగొట్టి గాయపడిన తన తండ్రిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.దీంతో ప్రాణాపాయం తప్పింది ఈ విషయాన్నీ అధికారులు స్పందించి వెంటనే పందుల పెంపకం దరులపై చర్య తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.



## డిండిలో విద్యార్థులతో పాటు భోజనం చేస్తున్న పందులు

జనసముద్రం డిసెంబర్ 23 : డిండి :-నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో పందులు,కుక్కలతో పాటు ఇతర మూగజీవాలు సైరవిహారం చేస్తున్నాయి.పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులతో పాటు పందులు కూడా భోజనం చేస్తూ కనిపించాయి.పందుల వలన రోగాలు తొందరగా వ్యాప్తి చెందుతాయని తెలిసి కూడా తమకేమీ పట్టనట్లుగా ఉన్నారని విద్యార్థులు తెలిపారు.పాఠశాల పరిసరాల పరిశుభ్రత,విద్యార్థుల భోజనం పట్ల భోజన సిబ్బంది,అధికారులు అలసత్వం వహించవద్దని రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.పాఠశాలకు అసంపూర్తిగా ప్రవాహరి గోడ ఉండడం వలన పందులను కట్టడి చేయలేకపోతున్నట్లు పాఠశాల సిబ్బంది తెలిపారు.విద్యార్థులు అనారోగ్యాలకు గురి కాకుండా నియోజకవర్గ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్,సంబంధిత అధికారులు చొరవ తీసుకొని అతి త్వరగా అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడను పూర్తిగా నిర్మించేలా చర్యలు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.



## ప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలి

**- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23 మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోప్రభుత్వ పథకాలను యువత సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో (డిఐపిసి) జిల్లా స్థాయి ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ టీ - ప్రైడ్ స్కీమ్ ద్వారా జిల్లాలోనీ షెడ్యూల్ ట్రైబ్ (ఎస్టీ) (31) మందికి రూపాయలు 95,61,860/- లక్షలు.,షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సి) 05, మందికి రూపాయలు -15,89,506/- లక్షలు, మొత్తం 1,11,51,366/- రూపాయల నిధుల కేటాయింపు కోసం కమిటీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం (36) మంది ఎస్సి,ఎస్టీ, లబ్ధిదారులకు సబ్సిడీ ఋణాల ప్రతిపాదనలు పంపామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు పి.ఎం విశ్వకర్మ, టీ ప్రైడ్, తదితర సౌకర్యాల ద్వారా జిల్లాలోనియువతీ,యువకులు వ్యాపార రంగాల్లో ప్రవేశించి ఉపాధి అవకాశాలను పొందాలని సూచించారు. పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్, పౌల్ట్రీ ఫామ్, రైస్ మిల్లు, జేసిబి, లారీలు, చిల్లి వ్యాపారం తదితర వాణిజ్య వ్యాపారాలు ఉన్నాయని, ప్రజలు వాటిని ఉపయోగించు కోవాలన్నారు. యువతి,యువకులు, ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే పథకాలపై పూర్తి అవగాహన కల్పించాలని సంబధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జిఎం ఏ.సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ డిడి సైదా నాయక్, ఎస్సి,ఈడి శ్రీనివాస్, ఎ.టి.ఓ సత్యనారాయణ, ఆర్.టి.ఓ సాయి చరణ్, లీడ్ బ్యాంకు మేనేజర్ మూర్తి, అధికారులు, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## పదోతరగతి విద్యార్థులకు ప్యాడ్లు, గైడ్స్ పంపిణీ

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, డిసెంబర్ 23 : స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రావినూతల జిల్లా పరిషత్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, గైడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ... మానవతా విలువలతో విద్యార్థులు ఉన్న స్థాయికి ఎదగాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ డాక్టర్ చల్ల కోటయ్య మాట్లాడుతూ.. విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణని పరిరక్షించాలని కోరారు. ఎంఇఓ పుల్లయ్య మాట్లాడుతూ.. స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ప్యాడ్స్ , గైడ్స్ విద్యార్థులకు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసుకు, సెక్రటరీ చల్ల కోటయ్య లకు పాఠశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి .రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ వెంకటేశ్వర్లు ( ఎన్.వి.), జి .రవి, మహేష్, జ్యోతి, ప్రమీల, కుమారి, మంగతాయారు, లిడియా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇంటి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె

జనసముద్రం న్యూస్. అశ్వారావుపేట నియోజకవర్గంలో త్వరలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇంటి నిర్మాణాన్ని అశ్వారావుపేట ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో భూమిపూజ శంఖుస్థాపన చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేజారె ఆదినారాయణ మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కలని నిజం చేయటానికి వారి ఆశను నెరవేర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని అందుకు అనుగుణంగా త్వరలోనే ఈ నియోజకవర్గానికి 3500 ల ఇండ్లు నిర్మించి పేద లకు అందిస్తామన్నారు. అలాగే ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు షరతులు లేవని లబ్ధిదారులు వారి ఆర్థిక వెసులు బాటును బట్టి నిర్మించుకోవచ్చన్నారుఈ ఇందిరమ్మరాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిఒక్కరికీ న్యాయంజరుగుతుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతుంద న్నారుఈ. కార్యక్రమంలో ఐదు మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ను కలిసిన మంద కొమురమ్మ నగర్ వాసులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23 మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ,మంద కొమురమ్మ నగర్ కాలని వ్యవస్థాపకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ కలిసి కాలని పరిస్థితి వివరించారు, మంద కొమురమ్మ నగర్ కాలని గౌ,శ్రీ మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో గత 11 సంవత్సరాల క్రితం ఎం ఆర్ పి ఎస్ జెండా తో కాలని నిర్మాణం చేయడం జరిగింది,గత బి ఆర్ఎస్ ప్రభుత్వం ఇంటి పట్టాలు,ఇంటి నెంబర్లు ఇవ్వడం జరిగింది,కానీ కాలనిలో ఇప్పటివరకు కనీస సౌకర్యాలు కరెంట్ స్తంభాలు, రోడ్లు, డ్రైయినేజీ లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు, మంద కొమురమ్మ నగర్ కాలానికి మీ ఎమ్మెల్సీ ఫండ్ నుండి కరెంట్ స్తంభాలు ఇప్పించాలని వినతి పత్రం అందజేశారు, ఎమ్మెల్సీ రవీందర్ రావు గారు సానుకూలంగా స్పందించి మా కాలానికి తప్పకుండా 10 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి మహిళా జిల్లా అధ్యక్షురాలు ఎండి రజియా, ఎంఎంఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు కత్తుల రేణుక వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎండి , పాషా ఎం ఎస్ పి జిల్లా నాయకులు కంది పాటి బిక్షపతి, ఈదురు సైదులు పాల్గొన్నారు



## సెమీ క్రిస్టమస్ వేడుకలు పిండ్రాల రాందాసు

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23

మహబూబాబాద్,జిల్లా కేంద్రం,టీపీసీసీ ఓబీసీ సెల్ స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పిండ్రాల రాందాసు ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు సెమి ( క్రిస్టమస్) ఏసుప్రభు పుట్టినరోజు పురస్కరించుకొని.. జిల్లా కేంద్రంలో 12వ వార్డులో సంచార జాతుల బుడగ జంగాల కాలనీలో కేక్ కట్ చేసుకొని సంబరాలు చేసుకోని క్రిస్టమస్ పండగ సంబంధించిన నిత్య అవసర వస్తువులు సరఫరా చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు 12 వార్డ్ ఇంచార్జి ఆవుల సతీష్ గాంధీపురం గ్రామము కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ రవిశెట్టి శేఖర్, టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, బండారు చిరంజీవి, నాయకులు గాంధీ వీరన్న,అశోక్, పేంద్రా అజయ్, తదితరులుపాల్గొన్నారు..



## అరుణోదయ నాగన్న ను విమలక్క తో కలసి పరామర్శించిన. బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23 మహబూబబాద్ జిల్లా ఖమ్మం జిల్లా లో నాగన్న నివాసం లో, తెలంగాణ ఉద్యమ కారుడు,బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి, మహబూబాబాద్ జిల్లా మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు, ముంజాల రాజేందర్ గౌడ్, అరుణోదయ నాగన్న ను కలసి ఆరోగ్యం విషయాలు తెలుకొని పారమర్శించడం జరిగింది రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ అరుణోదయ నాగన్న... బహుజన గొంతుక... నిస్వార్థ మైన జీవితం.. గడుపుతు ప్రజల కోసం... ప్రజలను చైతన్యం చేయడం కోసం.. పాటల ద్వారా విప్లవ అగ్నిజ్వలను రగిలించిన... ధ్రువ తార నాగన్న.,.. నమ్మిన సిద్ధాంతం కోసం... ప్రజల కోసం నిరంతరం వారి పాటల ద్వారా చైతన్యం చేసిన బహుజన బందుకు...పిడిత ప్రజల కోసం గోంతేత్తే ఒక గర్జన.... నాగన్న...అని కొనియాడాడు మా పెద్దక్క బహుజన గొంతు క... విమలక్క తో కలిసి పరామర్శించిన మా మిత్రబృందం.. మోకు దెబ్బ ఖమ్మం జిల్లా అధ్యక్షులు బండి నాగేశ్వరావు గౌడ్ . బహుజన సభ రాష్ట్ర కార్యదర్శి పండగంటి రాంబాబు.. వెంకట్ పాల్గొన్నారు



## బాధిత కుటుంబసభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా”మురళీ నాయక్

మహబూబాబాద్ జిల్లా బతనిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23

మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో ని 32వ వార్డ్ కు చెందిన కీ!!శే!!కత్రి నిలమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి బౌతిక కాయనికి పుల మాల వేసి నివాళులర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా”మురళి నాయక్ అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారికీ కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడు అండగా ఉంటానని భరోసా కల్పించారు..వారితో పాటు మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖలీల్, కాంగ్రెస్ నాయకులు గిరిధర్ గుప్త,నాయకులు, కార్యకర్తలు, తతిదారులు పాల్గొన్నారు..



## ప్రతి ఇంటికీ మంచి నీటిని అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### - ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్

### - ఖానాపూర్ నియోజకవర్గం

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23

ఖానాపూర్ : మారుమూల గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ కేంద్రాలలోని నీరు పేద కుటుంబాలకు మంచి నీటిని అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఖానాపూర్ పట్టణ కేంద్రంలో అమృత్ టు స్కిం కింద మంజూరైన నూతన త్రాగునిటీ పైప్ లైన్ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. గ్రామీణ పట్టణ కేంద్రాలలో నెలకొన్న తాగునీటి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రతి పేద వాడి దాహర్తిని తీర్చడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని,ప్రజా హితమే తమ ప్రభుత్వ అభిమతమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ని వెంటనే పార్లమెంటు నుండి సస్పెండ్ చేయాలి

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తాలో కేంద్ర మంత్రి అమితుషా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాసు మాట్లాడుతూ భారత పార్లమెంట్ లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తూ మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను సస్పెండ్ చేయాలని అన్నారు.మనువాదాన్ని దేశ ప్రజలపై రుద్దాలని చూస్తున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగ నిర్మాతను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచిందని ప్రధాని నరేంద్ర మోడీ అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి సస్పెండ్ చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.దేశాన్ని కుల మత ప్రాంతాలుగా విభజించి పరిపాలించాలని చూస్తున్న నరేంద్ర మోడీ దేశ ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.ఐక్యంగా కలిపి ఉంచుతున్న భారత రాజ్యాంగం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేసిన అమితుషాని వెంటనే మంత్రి పదవి నుండి సస్పెండ్ చేయాలి అన్నారు.భవిష్యత్తులో నరేంద్ర మోడీ ప్రభుత్వానికి తగిన విధంగా దేశ ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు.గత పదిన్నర సంవత్సరాల తమ పాలనలో దేశ ప్రజలకు ఏం చేశామో చెప్పుకోలేని స్థితిలో బిజెపి పాలకులు ఉన్నారని దేశ ప్రజలను మభ్యపెట్టి తమ మౌలిక సమస్యలపై దృష్టి పెట్టకుండా వాళ్ళ దృష్టిని మరల్చి ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ శక్తులకు దేశాన్ని అమ్మేస్తున్నారని అన్నారు.ప్రధానమంత్రి ఇప్పటికైనా స్పందించి అమిత్ షాపై చర్యలు తీసుకోకుంటే



భవిష్యత్తులో బీజేపీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియను రాష్ట్ర మహిళా కన్వీనర్ పొట్ట యాదమ్మ,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు మంద కిరణ్ కుమార్,నాయకులు బండారు శ్రీరాములు,నోముల ఎల్లారెడ్డి,ఆడపెల్లి జంగయ్య, సాయి, పొట్ట ఈశ్వరమ్మ,నర్సమ్మ,లక్ష్మి నరసమ్మ,శోభ,దేవమ్మ,సుగుణమ్మ,తదితరులు పాల్గొన్నారు.



## దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

### దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగిద్దాం

### ఎమ్మెల్యే డా”భూక్యా మురళి నాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23 మహబూబబాద్ జిల్లా గూడూరు మండలంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ , ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య దొరలపై పోరాటం చేసిన దొడ్డి కొమురయ్య అమరుడు అయ్యారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. భూక్యా మురళీ నాయక్ అన్నారు.గూడూరు మండల కేంద్రంలో ఎం.పి.డి.ఓ కార్యాలయం ఎదురుగా గొల్ల, కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ఆవిష్కరించారు.దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.తెలంగాణలో పదేళ్లనియంతృత్వ,నిరంకుశ,గడీలపాలనను కాంగ్రెస్ పార్టీ బద్దలు కొట్టి ప్రజా సంక్షేమానికి పాటుపడుతోందని ఉమ్మడి వరంగల్ జిల్లాలో దొడ్డి కొమురయ్య పుట్టడం మనకుగర్వకారణం అని అన్నారు.వరంగల్ జిల్లాలోని ఇమానాశ్రయం కి దొడ్డి కొమరయ్య అనే పేరు పెట్టాలని తెలియజేశారుపోరాటం,తిరుగుబాటు మన ఓరుగల్లు మట్టిలో ఉందని నిరూపించిన ఘనత దొడ్డి కొమురయ్యకు దక్కుతుందఈసందర్భంగా తెలియజేశారు.దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన మహబూబాబాద్ గొల్ల,కురుమ సంఘం నేతలను ఎమ్మెల్యే అభినందించారు.




## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం డిసెంబర్ 23 మెదక్ జిల్లాచిన్న శంకరంపేట మండలంలోని మిర్జాపల్లి గ్రామానికి చెందిన చింతల సిద్ధిరాములు వయసు 45 గత కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిసై ఇంట్లో గొడవ పడుతూ ఉండేవాడు నిన్న రాత్రి ఇంట్లో గొడవపడి బయటకు వెళ్లిపోయి మర్నాడు ఉదయం రాధిక లేచి చూసేసరికి ఇంటికి ఎదురుగా విద్యుత్ స్తంభానికి ఉరివేసుకొని వేలాడుతూ కనబడ్డాడు. మరణించిన వ్యక్తికి ఇద్దరు కొడుకులు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు శంకరంపేట ఎస్సై నారాయణ తెలిపారు.



## కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలి

జన సముద్రం న్యూస్ చిన్న శంకరంపేట మండలం డిసెంబర్ 23 మెదక్ జిల్లా శంకరంపేట మండలం చందంపేట గ్రామంలో కరెంట్ అధికారులపై రైతులు మండిపడ్డారు. గ్రామంలో కరెంట్ ట్రాన్స్ ఫార్మర్ నెలకు నాలుగు సార్లు కాలిపోయిన అధికారులు స్పందించడం లేదని వాపోయారు. ఇప్పటివరకు తూకాలు పోయలేదంటూ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి కొత్త ట్రాన్స్ ఫార్మర్ తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.



## ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కలిసిన పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు వేముల వెంకన్న

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 23మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ ని కలిసిన జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల వెంకన్న జిల్లా కోశాధికారి) పెండెం రమేష్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాభి లక్ష్మయ్య మరియు రాష్ట్ర సహాయ కార్యదర్శి చెలమల్ల నారాయణ వారిని మర్యాద పూర్వకంగా కిలిసి, జిల్లా పద్మశాలి సంఘం మహబూబాబాద్ లో బారి బహిరంగా సభ పదివేల మందికి తగ్గకుండా జరుపుతూ మరియు టెక్స్టైల్ పార్కు 200 ఎకరాలకు సంబంధించి ల్యాండ్ ను ఉద్దేశించి చర్చించడం జరిగింది.దీనికి వెంటనే ఎమ్మెల్యే స్పందించి మీరు మీ పద్మశాలి కుటుంబాలు మా వెన్నంటు ఉన్న విషయాన్ని గుర్తు చేస్తూ వెంటనే ల్యాండ్ మార్క్ చేయిస్తాను అని చెప్పడం జరిగింది.సభకు సంబందించిన విషయంలో మన నాయకులు అందరూ అలర్టుగా ఉండగలరని విజ్ఞప్తి . ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ యువజన సంఘం తదితరులు పాల్గొన్నారు




## అనురాగ్ కళాశాల వారిచే రైతు అవగాహన సదస్సు

### - ముఖ్య అతిథులుగా పాల్గొన్న మాజీ ఎంపిటిసి సుభాష్ రెడ్డి,మాజీ సర్పంచ్ పాండురంగం గౌడ్,మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్ యాదవ్

యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.23,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం జమీలాపేట్ గ్రామంలో అనురాగ్ కళాశాల వారిచే రైతు అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఐదు రకాల సేంద్రియ రసాయనాల పద్ధతిని రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ మాజీ ఎంపిటిసి కొమ్మిడి సుభాష్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎరుకల పాండురంగం గౌడ్,మాజీ ఉప సర్పంచ్ తిప్పర బోయిన శ్రీకాంత్ యాదవ్ మరియు గ్రామ రైతులు సతీష్ రెడ్డి,వెంకటరెడ్డి,నర్సిరెడ్డి,ప్రభాకర్ రెడ్డి మురళీధర్ యాదవ్,మల్లేష్ యాదవ్, నరసింహా యాదవ్,దర్శన్ గౌడ్,రాములు కళాశాల లెక్చరర్స్ పాల్గొనడం జరిగింది.



## ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు బొమ్మ కంటి రాంబాబు ఇంటిదగ్గర సెమీ క్రిస్మస్ వేడుకలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ డిసెంబర్ 23 మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కొత్తపేట గంధంపల్లి గ్రామంలో బొమ్మ కంటి రాంబాబు ఇంటిదగ్గర సెమీ క్రిస్మస్ వేడుకలు సందర్భంగా ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య తో కేక్ కటింగ్ మినీ క్రిస్మస్ వేడుకలు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ బయ్యారం మండలం ప్రజలు ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ గంధంపల్లి పాస్టర్ జీవన్ బాబు ప్రభాకర్ రెడ్డి బయ్యారం మండల ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు బొమ్మ కంటి రాంబాబు గ్రామ అధ్యక్షుడు రామ్మూర్తి గట్టు శ్రీను సభ్యులు వెంకన్న ప్రశాంత్ భాస్కర్ కొల్లిపాక రవి ప్రభాకర్ రెడ్డి పగడాల శీను ఏర్పుల శీనుఐ కొత్తపేట ఐ ఎన్ టి యు సి ఆటో యూనియన్ అధ్యక్షులు సురబాక వెంకన్న పట్యం నానాజీ సిసింద్రీ పట్యం నానాజీ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



జనసముద్రం న్యూస్ ప్రతినిధి డిసెంబర్,24 అమనగల్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఆమనగల్లు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా దుడ్డు కృష్ణ యాదవ్ ఇటీవలే నియమితులైన సందర్భంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ. కార్యకర్తలందరినీ కలుపుకుని కలిసికట్టుగా పనిచేయాలని కొరారు.
ఈకార్యక్రమంలో రాజశేఖర్, జంతుక రాజు, తోట శ్రీను, పాతకోట రాజు, కొండల్ రెడ్డి. తదితరులు పాల్గోన్నారు

# సున్నిపెంటలో ఒక స్త్రీ ఒక వ్యక్తి గాయాలతో ఘటన చోటుచేసుకుంది పోలీసులు సహాయంతో హాస్పిటల్ కి తరలింపు





జనసముద్రం న్యూస్ డిసెంబర్,24 ( నంద్యాల జిల్లా ) సున్నిపెంట గ్రామం గుర్తుతెలియని ఒక స్త్రీ ఒక వ్యక్తి గాయాలతో రోడ్డుపై పడి ఉండటంతో 108 సహాయంతో హాస్పిటల్ కి తరలించారు హాస్పటల్ సిబ్బంది వాళ్లకి చికిత్స చేస్తూ ప్రాణానికి ఎటువంటి హాని లేదని తెలియజేశారు

# తిమ్మినోని పల్లి గ్రామంలో మెటల్ రోడ్డు పను లకు భూమి పూజ



వెల్దండ,డిసెంబర్,24(జనసముద్రం న్యూస్) వెల్దండ మండల పరిధి లోని తిమ్మినోని పల్లి రాచూర్ మధ్యలో గల మ ట్టి రోడ్డు కు మెటల్ రోడ్డు పనులను సోమవారం అజూర్ పవర్ 37 ప్రైవేట్ లిమిటెడ్ అధికారులు కాంగ్రెస్ నాయ కులు భూమి పూజ చేసి పనుల ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మెటల్ రో డ్డు పనులకు నిధులు మంజూరు చేసిన హజూర్ పవర్ 37 ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారికి గ్రామ స్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ అధికారులు సైట్ ఇంజనీర్ మౌనేష్ ఇంచార్జ్ సుధీర్ టెక్నీషి యన్స్ గోవింద్ మహేష్ ఉద్యోగు లు సంతోష్ శివ ప్రశాంత్ సంజన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి కాంగ్రెస్ యువ నాయకులు హరికిషన్ నాయక్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ నాయ కులు పర్వతాలు గుత్తి వెంకటయ్య వెంకట్ రెడ్డి శేఖర్ రెడ్డి శ్రీని వాస్ రెడ్డి కదారి శ్రీని వాస్ యాద వ్ జంగారెడ్డి రమాకాంత్ రెడ్డి తాజుద్దీన్ గండి కోట రాజు పద కంతి వెంకటేష్ చంద్ర శేఖర్ రాజ్ కి శివ రాములు భక్య నాయక్ గోపాల్ నరేష్ మ ల్లేష్ శ్రీను నాయక్ కిషన్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలని కోరుతూ కమిషనర్ కు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వినతి పత్రం అందజేత




మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ 23: మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఉత్తమ్ నగర్, మల్లికార్జున్ నగర్, గౌతమ్ నగర్ తదితర కాలనీలోని అభివృద్ధి పనుల కోసం నిధులను మంజూరు చేయాలని సోమవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలాంబర్తిని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ మర్యాదపూర్వక కలిసి వినతి పత్రంను అందజేశారు.
ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గౌతమ్ నగర్ డివిజన్ లోని పలు కాలనీలు, బస్తీల అభివృద్ధి కొరకు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కమిషనర్ ను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మౌన ర్యాలీ




జనసముద్రం న్యూస్ డిసెంబర్24 : హుజూర్ నగర్ పట్టణ అంబేద్కర్ సంక్షేమ సంఘం ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై పార్లమెంటు కేంద్ర హోంశాఖ మంత్రులు అమిత్ షా మాట్లాడిన మాటలు ఖండిస్తూ మౌన ర్యాలీ నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో పట్టణ అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ దేశాలన్నీ కూడా విగ్రహాలను ప్రతిష్టించి దేవునిగా భావిస్తున్నారు అమిత్ షా ఒక భారతీయుడు ఉండి రాజ్యాంగ నిర్మాతను అవమాన పరచటం ఖండిస్తూ అంబేద్కర్ చదివిన చదువుల్లో అమిత్ షా ఎన్నో వంతు అని ఖండించినారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చింతిరాల నాగయ్య మరియు మంద నాగరాజు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు రెడపుంగు రాము కందుకూరి రాములు మరియు మున్సిపాలిటీ కౌన్సిలర్ కస్తాల శ్రవణ్ కుమార్ గల్లా వెంకటేశ్వర్లు మీసాల కిరణ్ మేళ్లచెరువు ముక్కంటి కస్తాల రవి మేళ్లచెరువు చిన్న లక్ష్మయ్య పెదబాబు రాజేష్ మెరుగ సాయి మేళచెరువు సురేష్ నూక పంపు ప్రసాద్ చింతల వెంకటేశ్వర్లు మీసాల వెంకన్న తదితరులు పాల్గొని నిరసన వ్యక్తం చేసినారు

# మహిళ మండలి ఆధ్వర్యంలోమాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పి.వి వర్ధంతి.



జనసముద్రండిసెంబర్ 23బ్యూరో : భారత అభివృద్ధి ప్రదాత ప్రపంచ అగ్ర దేశాలతో పోటీ పడే విధంగా భారతదేశాన్ని అన్ని రంగాలలో విస్తరింపజేసిన భారత మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పివి నరసింహారావు గారి వర్ధంతిని భద్రాచలం రంగనాయకుల గుట్ట మహిళా మండలి ఆధ్వర్యంలో శ్రీ పి.వి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ హాజరయ్యారు.
ముందుగా శ్రీ పి.వి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా రవికుమార్ శర్మ మాట్లాడుతూ తనమేధా సంపత్తితోభారతదేశాన్ని అగ్ర రాజ్యాలతో పోటీపడే విధంగా భారత్ ను తీర్చిదిద్ది మన దేశ అభివృద్ధికి శాశ్వత పునాదులు వేశారని, తద్వారా ప్రపంచ దేశాలలో మన దేశ ప్రతిష్టనుఇనుమ డింపజేశారని పేర్కొన్నారు.
ప్రపంచ బ్యాంకులో ఉన్న మన బంగారాన్ని విడిపించి మన దేశ గౌరవాన్ని హిమాలయాల ఎత్తుకు పెంచే విధంగా కృషిచేసి మన దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని తెలిపారు.
మన దేశ ప్రతిష్టను శభాష్ అనే విధంగా పథకాలు రూపొందించి విజయవంతంగా అమలు చేసిన సమర్థ పాలకుడు భారతరత్న స్వర్గీయ పి.విసేవలను కొనియాడారు. భారతదేశ అభివృద్ధికి తన జీవితాంతం సేవలు అందించిన మాజీ ప్రధాని భారతరత్న స్వర్గీయ పీవీ జయంతి వర్ధంతి వేడుకలు దేశవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో నిర్వహించాలని రవికుమార్ శర్మ కోరారు. నేటి యువతరం భారతరత్న శ్రీ పివి బాటలో పయనిస్తూ దేశాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని, మహిళా మండలి వారు కోరారు. అనంతరం మధుర పదార్థాలు పంపిణీ చేశారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలకాలి







**- ముఖ్యమంత్రి రాకతో మెదక్ జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు వెలుతుంది....**
**- ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి....**
**- ఏడుపాయాలలో ముఖ్య మంత్రి పర్యటన ఏర్పాట్లలో మెదక్ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు....**

మెదక్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23 ( జనసముద్రం న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మెదక్ జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికి , పర్యటన విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రోహిత్ రావ్ అధికారులను ఆదేశించారు.
సోమవారం ఏడుపాయల్లో ముఖ్యమంత్రి పర్యట ఏర్పాట్లను పరిశీలిస్తూ ఏలాంటి లోటుపాటు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.
ట్రాఫిక్ నియంత్రణ చేసి బార్కెడ్లు ఏర్పాటు చేయాలన్నారు. హెలిపాడ్ దిగే ప్రదేశాన్ని పరిశీలించారు.
ఏడుపాయలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అదనపు కలెక్టర్ నగేష్, పాపన్నపేట ఎస్సై ఎస్సై శ్రీనివాస్ గౌడ్, వివిధ శాఖల అధికారుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోదుగులగూడెం, జుజుర్ తండా, బేగావత్ తండా, గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం.






జన సముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్) మహబూబాబాద్ జిల్లా,కురవి మండలం, మోదుగుల గూడెం, జుజుర్ తండా, బేగావత్ తండా, గ్రామ పంచాయతీలకి ఇందిరమ్మ సర్వేను విజిట్ నిర్వహిస్తున్న రెవెన్యూ ఆర్ఐ మరియు సూపర్వైజర్ లక్ష్మి రెడ్డి విజిట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోదుగుల గూడెం, జుజుర్ తండా, బేగావత్ తండా, గ్రామ పంచాయతీలకి చెందిన కార్యదర్శులు తేనె సహదేవ రాజ్ , అలాగే భవాని కార్యదర్శి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల సర్వేను చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అధికారులు గ్రామంలో ఇంటి ఇంటి సర్వే గురించి ప్రజలకి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం గురించి వివరాలు తెలియజేస్తూ అరుహూలైన నిరుపేదలకు గుడిసె రేకులు ఉన్న వారికీ మొదటి విడుత ఇండ్ల మంజూరుఉంటుందని గ్రామస్తులకు తెలియజేశారు,

# ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం

**- సర్వ మతాలకు రక్షణ కల్పించడమే తెలంగాణ ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం....**
**- గతంలో ఎన్నడు లేని విధంగా చర్చిల నిర్మాణానికి మరమ్మత్తులు...**
**- ఆధురనీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు....**
**- అన్ని మతాల సారాంశం మానవసేవయే మాధవ సేవ...**
**- క్రిస్టియన్ సోదరులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్....**







మెదక్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23 ( జనసముద్రం న్యూస్):- మెదక్ జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలో మాయ గార్డెన్ లో నిర్వహించిన క్రిస్టమస్ సెలబ్రేషన్స్-2024 వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిన మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, మైనార్టీ సంక్షేమ అధికారి జామలా నాయక్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు తో కలిసి శాసనసభ్యులు పాల్గొన్నారు.
ఈసందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ క్రీస్తు సోదరులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు.
ఏసుక్రీస్తు బోధనలు సర్వమానవాళికి మార్గదర్శకం అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాలుగా మెదక్ నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం కాలంలోనే 30 కోట్లతో మెదక్ చర్చిని అభివృద్ధి చేసినట్లుగా వివరించారు.
గత పాలకులు మెదక్ జిల్లా అభివృద్ధికి కన్నెత్తి కూడా చూడలేదని, అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచామన్నారు
మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మెదక్ జిల్లాకు వస్తున్నట్లుగా వివరించారు. వినయం, కరుణను ఆచరాత్మకంగా చూపించిన వ్యక్తి ఏసుక్రీస్తు అని కొనియాడారు. ఏసుక్రీస్తు మనుషులను అందరిని ప్రేమించాలి, మార్గంలో నడవాలి, సేవా భావంతో మెలగాలని అన్న క్రీస్తు బోధనలు

# ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న పట్టించుకోరా...? : గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు భగత్ సింగ్ నగర్ వాసుల ధర్నా






కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 23 గత కొన్ని రోజులుగా 128 - చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ లోని దోబీ ఘాట్ వద్ద గల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాదారులు కబ్జా చేస్తుండగా, అధికారులు మాత్రం ఆ నిర్మాణాల వైపు కన్నెత్తి చూడకపోవడంపై భగత్ సింగ్ నగర్ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కుత్బుల్లాపూర్ లోని గాజులరామారం సర్కిల్ మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... భగత్ సింగ్ నగర్ లోని దోభిఘాట్ వద్ద గట కొన్ని రోజులుగా కొందరు వ్యక్తులు అక్రమ నిర్మాణాలు చేపడుతూ ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తూ దాదాపు 16 రూములను నిర్మించి ఫ్లాట్ కి 50 లక్షల చొప్పున వసూలుచేస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారు.
ఈ కబ్జా విషయంపై అటు ఎమ్మార్వో అధికారులకు, ఇటు మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాన్ని పరిరక్షించాల్సిన ప్రభుత్వ అధికారులు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతోనే ఈ ధర్నాకు దిగాము. ఇకనైనా అధికారులు వెంటనే స్పందించిఅక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి.
కార్యక్రమంలోకాలనీవాసులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# సి ఆర్ టి లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి

- ఉట్నూర్ సి ఆర్ టి సంఘం నిరవధిక సమ్మెలో బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్
- ఖానాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ జాన్సన్ నాయక్





ఖానాపూర్ నియోజకవర్గం
డిసెంబర్ 23 జనసముద్రం న్యూస్
తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్ (సి ఆర్ టి) సంఘం ఆధ్వర్యంలో ఉట్నూర్ లో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో పాల్గొని సి ఆర్ టి మద్దతును ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భుక్యా జాన్సన్ నాయక్ ఈ సందర్భంగా భుక్యా జాన్సన్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గిరిజన ఆశ్రమ పాఠశాలలో మరియు ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ (సి ఆర్ టి)లను వెంటనే మినిమం టైమ్ స్కేల్ మరియు ఉద్యోగ భద్రతను కల్పించాలని గత బీఆర్ఎస్ పార్టీ హయాంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సి ఆర్ టి ల సమస్యలు కష్టాలు దృష్టిలో ఉంచుకొని జీతాలు పెంచారని.. ఖచ్చితంగా రాబోయే రోజుల్లో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తో పార్టీ అధిష్టానానికి సి ఆర్ టి ల సమస్యలు సాధనకై ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని.వెంటనే సి ఆర్ టి ల సర్వీసులను క్రమబద్ధీకరించి ప్రతి నెల ఒకటవ తేదీన గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించేలా ప్రభుత్వం కృషి చెయ్యాలి మహిళ సి ఆర్ టి లకు వేతనంతో పాటు 180 రోజుల ప్రసూతి సెలవులను వర్తింపచేయాలి ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన సిఆర్టి లకు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలి. సి ఆర్ టి లకు పిఎఫ్ సౌకర్యాన్ని కల్పించి 61 సంవత్సరాలు నిండిన సి ఆర్ టి లకు 20 లక్షల రూపాయల రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందించాలి. సి ఆర్ టి ల అందరికీ హెల్త్ కార్డు సౌకర్యాన్ని అందించేలా ప్రభుత్వం కృషి చేయాలి. మహిళా సి ఆర్ టి లకు పిల్లల సంరక్షణ కోసం వేతనంతో కూడిన చైల్డ్ కేర్ లీవ్స్ అమలు చేయాలి. గత ప్రభుత్వంలో కేసీఆర్ సి ఆర్ టి లకు జీతాలు పెంచారు కానీ దుర్మార్గపువశాత్తు ఈ సారి బీ ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి రాకపోవడంతో రాష్ట్రంలో కేవలం సి ఆర్ టి లు కాకుండా అన్ని వర్గాల సమస్యలు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి.. సి ఆర్ టి ల న్యాయమైన డిమాండ్ ల సాధన కోసం మా వంతు సహాయ సహకారాలు అందిస్తామని.. ప్రభుత్వం వెంటనే నెరవేర్చి సిఆర్టి లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

# కరెంట్ షాక్ తగిలి రైతు మృతి



మెదక్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 23
( జనసముద్రం న్యూస్):
విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజువైర్ వేయడానికి జంపర్ ఆఫ్ చేస్తుండగా అదుపుతప్పి ట్రాన్స్ఫార్మర్ పై రైతు పడడంతోవిద్యుత్ ఘాతంతో మృతి చెందిన సంఘటన సోమవారం సాయంత్రం కొల్చారం మండలం సంగయ్యపేట గ్రామ శివారులో జరిగింది. మృతుని బంధువుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ముకిరే మల్లయ్య (60) తన వ్యవసాయ పొలం వద్ద వరి నారుకు నీరు పారించడానికి వెళ్లగా ఒక ఫీజులో కరెంటు రాకపోవడంతో విద్యుత్ ట్రాన్స్ఫారం వద్దకు వెళ్లి చూస్తుండగా ఫీజు వైరు పోవడంతో ఏ బి స్విచ్ జంపర్ ఆఫ్ చేస్తుండగా అదుపుతప్పి ట్రాన్స్ఫార్మర్ పై పడిపోయాడు. దీంతో విద్యుత్ ఘాతానికి గురైన మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య సత్తమ్మ, కుమారుడు నరసింహులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్సై మహమ్మద్ గౌస్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మాజీ ప్రధాని పి వీ చిత్రపటానికి ఘన నివాళులు తెలియజేసిన కాంగ్రెస్ సేవాదళ్.



జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి :
తెలంగాణ రాష్ట్ర తొలి ప్రధాని శ్రీ పీవీ నరసింహారావు గారి వర్ధంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని జూనియర్ కళాశాల ఆవరణలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ వారు పివి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు తెలియజేశారు.

ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు, మాట్లాడుతూ
భారత దేశంలో ప్రధానమంత్రిగా ఉండి ఎన్నో సంస్కరాలు తీసుకొచ్చిండు ఇయాల ఆర్థిక వ్యవస్థ బలోపేతం మార్పులు తీసుకొచ్చిండు మైనార్టీ ప్రభుత్వం నడిపిన ఘనత ఒక పీవీ నరసింహారావు 17 భాషలు మాట్లాడే వ్యక్తి దేశ ఆర్థిక సంస్కరాలు రాజనీతి జ్ఞానుడు తెలంగాణ ముద్దుబిడ్డ మన మాజీ ప్రధాని పివి నరసింహారావు ఘనంగా నివాళులు కాంగ్రెస్ సేవాదళ్ టౌన్ ప్రెసిడెంట్ దాకూరి ప్రకాష్, చిన్నగాని బలరాం, కూర శివ, శ్రీశైలం మరియు సీనియర్ సిటిజన్స్ ఎం బలేశ్వర్, కృష్ణమూర్తి, మల్లయ్య, బానోత్ దేవా, కృష్ణారెడ్డి, నక్క పాండు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య హై స్కూల్ నందు పోలీస్ అవగాహన సదస్సు అవగాహన సదస్సు"





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 23
విద్యార్థి దశలో చదువు చాలా ముఖ్యం
చదువుకునే సమయంలో చెడు ఆలోచనలకు తావివ్వద్దు – షీ టీం ఎస్ఐ సునంద.
గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలుతెలుపవద్దు–సైబర్ క్రైమ్ ఎస్ఐ కరుణాకర్.
మహబూబాబాద్ టౌన్ పరిధి మహబూబాబాద్ ఎస్పీసుధీర్‌రాంనాథ్‌కేకన్‌ఐపీఎస్ ఆదేశానుసారంగా మహబూబాబాద్ టౌన్ పిఎస్ పరిధిలోని శ్రీ చైతన్య హై స్కూల్, మహబూబాబాద్ నందు షీ టీం ,మహబూబాబాద్ టౌన్ పోలీసులు, భరోసా, మరియు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలపై గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై సునంద మాట్లాడుతూ బాలికల భద్రత షీ టీం లక్ష్యం అని తెలిపారు. పాఠశాలలో కానీ, బయట కానీ, ఎక్కడైనాఆకతాయిలు బాలికలను భయాందోళనలకు గురిచేసిన, వేధించి ఇబ్బంది కలిగించిన, లేదా ఇబ్బందికరంగా మాట్లాడిన, తమకు ఫిర్యాదు చేయాలని, విద్యార్థినిలు చిన్న విషయాలకు ఆవేదనలకు గురికాకూడదని, మంచి ఆలోచనలతో చదువుకోవాలని సూచించారు. మహిళలపై కానీ, విద్యార్థినిలపై కానీ వేధింపులు జరిగినట్లయితే మా షీ టీం వాట్సాప్ నెంబర్ 8712656935 నాకు సమాచారం అందించాలని తెలిపినారు.
మహిళలు విద్యార్థినిలు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి బెదిరింపులకు భయపడవద్దని అవగాహన కల్పించారు.
ప్రయాణాలలో మహిళలు మరియు విద్యార్థినిలు అందరూ తప్పనిసరిగా( టి సేఫ్ ) ట్రావెల్ షేప్ యాప్ ని ఉపయోగించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని, ఇట్టి యాప్ ని ఉపయోగించడం వలన ప్రయాణం సురక్షితంగా ఉంటుందని, ప్రయాణంలో పోలీసు సహాయం తప్పక ఉంటుందని వివరించారు.
సమాజంలో మహిళలు మరియు బాలికలు తెలిసిన వారితోనే ఎక్కువ వేధింపులకు గురవుతున్నారని, అలాంటప్పుడు జాగ్రత్త పడాలి తప్ప అధైర్య పడవద్దు అని, వేధింపులకు పాల్పడిన వారి వివరాలతో షీ టీం ని సంప్రదించి ఫిర్యాదు చేస్తే అట్టి వారి ఆట కట్టించి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాది వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.
సైబర్ క్రైమ్ ఎస్ఐ కరుణాకర్ మాట్లాడుతూ తమ వ్యక్తిగత సమాచారం గానీ కుటుంబ సభ్యుల సమాచారం గానీ, సామాజిక మాధ్యమాలలో పెట్టకూడదని, వ్యక్తిగత ఫోటోలు డిపిలు పెట్టుకోవద్దు అని చెప్పారు.
తమ వ్యక్తిగత సమాచారం బ్యాంకు వివరములు ఏటీఎం పిన్ నెంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దని సూచించారు మొబైల్ యాప్ లలో వచ్చినటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేసి సైబర్ నేరాల బారిన పడకూడదని సూచించారు. ఒకవేళ సైబర్ నేరాల బారిన పడిన అధైర్య పడకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్1930 ఫిర్యాదు చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టౌన్ ఎస్ఐ శివ మాట్లాడుతూ విద్యార్థినిలపై ఆకతాయిలో ఇబ్బందులకు గురి చేసిన అసాంఘిక చర్యలకు పాల్పడితే పోలీసు వ్యవస్థ చూస్తూ ఊరుకోదని అట్టి వారిపైచట్టప్రకారంచర్యలుతీసుకుంటామనితెలిపారు.
ముఖ్యంగా మైనర్లు డ్రైవింగ్ చేయకూడదని,
రోడ్ సేఫ్టీ, ట్రాఫిక్ రూల్స్ గురించి వివరించారు.
అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 సేవలను వినియోగించుకోవాలని సూచించారు.
యాంటీ వుమెన్ ట్రాఫికింగ్ గురించి ఉమెన్ పీసీ సుప్రజ వివరించారు భరోసా విధులు, మరియు పనితీరు ఫోక్సో చట్టాల గురించి మరియు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి భరోసా సపోర్ట్ పర్సన్ జయశ్రీ వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మధు సార్, అధ్యాపక సిబ్బంది, షీ టీం సిబ్బంది పార్వతి, రమేష్, మహబూబాబాద్ టౌన్ బ్లూ కోర్ట్ కానిస్టేబుల్స్ మంగీలాల్, యుగంధర్.భరోసా సపోర్ట్ పర్సన్ బేబీ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 23
మహబూబాబాద్ జిల్లా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు,
హాస్పిటల్లోని డయాలసిస్ కేంద్రం, ఫార్మసీ, ఇన్ పేషంట్ల వార్డ్స్,సాధారణవార్డులను తిరుగుతూ
చికిత్స పొందుతున్న పేషెంట్లకు అందుతున్న వైద్య సేవల వివరాలు వారిని అడిగి తెలుసుకున్నారు,
అత్యవసర పరిస్థితులలో వచ్చే ప్రతి ఒక్కరికి వైద్య చికిత్సలు అందించాలని, పేషెంట్స్ వారిని ఆప్యాయతగా చూసుకోవాలని, వైద్య పరీక్షలు వెంట వెంటనే నిర్వహించి చికిత్సలు చేయాలన్నారు,
ఆస్పత్రి ఆవరణంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళ శక్తి క్యాంటీన్ ను తనిఖీ చేశారు ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు, నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు,
ఆస్పత్రిలోని పెండింగ్ లో ఉన్న విస్తరణ, అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు,
హాస్పటల్లోడాక్టర్స్, వైద్య సిబ్బంది, నిత్యం అందుబాటులో ఉండాలని, సమయపాలన పాటించాలని సూచించారు,
కలెక్టర్ వెంట హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గఫార్, సిబ్బంది ఉన్నారు.

# మహా పడిపూజకు ఈటల రాజేందర్ ను ఆహ్వానించిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి ప్రతినిధి– జనసముద్రం డిసెంబర్ 23
కూకట్ పల్లి వివేకానంద నగర్ శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానం నందు డిసెంబర్ 31'వ తేదీన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించే మహా పడిపూజ మహొూత్సవంలో పాల్గొనవలసిందిగా అని కోరుతూ ఈరోజు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నివాసంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి వడ్డేపల్లి రాజేశ్వరరావు పడిపూజకు ఆహ్వానించారు, వారి ఆహ్వానం మేరకు ఈటెల రాజేందర్ స్పందిస్తూ కచ్చితంగా ఈసారి అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గొంటామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కూకట్ పల్లీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, వి.వి నాగర్ డివిజన్ అధ్యక్షడు నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి -: ఎమ్మెల్యే పాయం.





జనసముద్రం న్యూస్,పినపాక , డిసెంబర్ 23.
ప్రభుత్వ పాఠశాలల్లో ,హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వ మెనూ ప్రకారం భోజనం అందజేయాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం పినపాక మండల పర్యటనలో భాగంగా మండల పరిధిలోని ఐలాపురం ఆశ్రమ పాఠశాలను ఆయన పరిశీలించారు. మధ్యాహ్న భోజన సమయంలో మెనూ పరిశీలించి విద్యార్థులను విద్యా విధానం ,భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోసమస్యలుఉంటేతనకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో తాగునీటి సౌకర్యాన్ని పరిశీలించారు. నీటి ట్యాంకులను శుభ్రం చేయాలని, మెనూలో తేడా వస్తే శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పొట్లపల్లిలో మెగా వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, లక్ష్మారెడ్డి, ఉడుముల రవి, సాంబ, కొరసా బాలకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా పతినిధులు తోలేం కళ్యాణి, ఈసం భవతి, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖలో మరో మానవ కోణం



కూకట్ పల్లి ప్రతినిధి– జనసముద్రం డిసెంబర్ 23
పోలీస్ శాఖ వారి ఈ మానవ కోణంలోని దృక్పథం అత్యంత అభినందనీయం. పరిస్థితుల ప్రభావమో, జన్య లోపాలో లేదా ఏదైనా కారణమో తెలియదు. ప్రపంచంలో అత్యంత నిరాదరణకు గురైతూ, అటు వారి జీవితాలకు అర్థం ఆధారం లేకుండా, ఇటు ప్రజల జీవితాలకు ఇబ్బంది కలిగించే విధంగా ఆ జాతి మానవులందరి బ్రతుకులు అగమ్యగోచరంగా, వర్ణనాతీతంగా మారిన సమయంలో, వారికి సమాజంలో ఒక స్థానం కల్పించాలంటేనే మొహమాటంతో సిగ్గు పడే ప్రస్తుత సమాజంలో, వారి వెతలు చూసి వారి వల్ల ప్రజలకు జరిగే ఇబ్బందులు చూసి, సమాజంలో అత్యంత కీలకమైన పాత్ర పోషించే పోలీసు శాఖ వారు పోలీస్ ప్రతిష్టాత్మకమైన పోలీసు ఉద్యోగ కల్పనలో భాగంగా ట్రాఫిక్ విభాగంలో కిన్నెరులకు జీవనోపాధి కలిపిస్తూ, సమాజంలో వారి గౌరవం పెంపొందిస్తూ వారిని సరైన మార్గంలో నడిపే దిశగా వారికి ట్రాఫిక్ పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగ కల్పన చేసి వారికి గౌరవప్రదమైన జీతభత్యాలు ఇచ్చి వారికి సమాజంలో గౌరవం కలిపిస్తూ ఒక గొప్ప కార్యక్రమానికి నాంది పలికారు.

# నల్గొండలో టీ యస్ యు టీ యఫ్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర డిసెంబర్ 23,
రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ టిఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో గోడ పత్రిక ఆవిష్కరణ
తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక మహాసభలు నల్గొండ కేంద్రంగా డిసెంబర్ నెల 28, 29, 30 తేదీల్లో జరుగనున్నాయి. ఆ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ.. టీఎస్ యుటిఎఫ్ ఎర్రుపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు గోడపత్రిక ఆవిష్కరణ జరిగింది..
ఎర్రుపాలెం మండలం వివిధ పాఠశాలలు నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అనుమోలు కోటేశ్వరరావు మండల ప్రధాన కార్యదర్శి నంద్రు వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు కోశాధికారి నీలం సైదారావు మండలకార్యదర్శిటిఅనితారెడ్డిలిలు ఆవిష్కరించారు.
ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ నాయకులు సురేష్,చలం, ఎం శ్రీనివాసరావు, బి రాజారావు, పుల్లారావు, ఇందిరా, ఎస్ వెంకమ్మ, జీవన్, ఖాజా మొహిద్దిన్, నాగరాజు, ఎం నాగేశ్వరరావు, సత్యనారాయణ, సుబ్బరామరాజు, శీలం రత్నకుమారి, నవీన్, నరసింహారావు, తిరుపతమ్మ, బాబి, హసన్ సాహెబ్, సిహెచ్ నాగేశ్వరరావు, శంకర్, బాలకృష్ణ ,శ్రీను, ఫాతిమా సురేష్ చలం సీతామాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి.



కూకట్ పల్లి ప్రతినిధి జన సముద్రం డిసెంబర్ 23
శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని హనుమాన్ నగర్, వివేకానంద నగర్ కాలనీలలో జరుగుతున్న సిసి రోడ్డు పనులను, మరియు సీవరేజ్ లైన్స్ సరిగా లేవని మురుగునీరు ఇంటి లోపలికి వస్తుందని కార్పొరేటర్ కి దృష్టికి తీసుకువస్తే జిహెచ్ఎంసి ఏఈ నికిల్, హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ ప్రియాంక తో కలిసి పరిశీలించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. కార్పొరేటర్ మాట్లాడుతూ సిసి రోడ్ నీ నాణ్యతతో వేసి క్యూరింగ్ చేసి వీలైనంత తొందరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అలాగే సివరేజ్ లైన్స్ మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో నరసింహ, ఎర్రన్న, వెంకటయ్య, కాసిం, నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# హెచ్ పి రోడ్డు లో నూతనంగా వేసిన రోడ్డును అధికారులతో కలిసి పరిశీలించిన కార్పొరేటర్



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 23 ఫతేనగర్ డివిజన్ పరిధిలోని హెచ్పి రోడ్ గాయత్రి మందిర్ మరియు హెచ్పి రోడ్ మెయిన్ రోడ్ లో గల 2 సప్లైన్ లకు 40 లక్షల జిహెచ్ఎంసి నిధులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో వేసిన రోడ్డును స్థానిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తూము జగదీష్ డి ఈ స్రవంతి ఏ ఈ రాధాకృష్ణ గార్లతో కలిసి పరిశీలించడం జరిగింది

కార్పొరేటర్ మాట్లాడుతూ హెచ్పి రోడ్ లో 90% డ్రైనేజీ రోడ్డు వాటర్ లైన్స్ పనులు పూర్తి చేయడం జరిగింది మిగిలిన 10% కూడా అతి త్వరలో పనులు పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది

హెచ్పి రోడ్ గాయత్రి మందిరం రోడ్డులో అత్యధికంగా భూగర్భ డ్రైనీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేది నూతన డ్రైనేజీ లేని వేసి ఆ తర్వాత రోడ్డు వేసేయడంతో ప్రజలు కార్పొరేటర్ తో సంతోషం వ్యక్తం చేశారు

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : ఆర్. మధుసూదన్ రెడ్డి.



జనసముద్రం న్యూస్,పినపాక, డిసెంబర్ 23.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27, 28 తేదీల్లో జరిగే రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మెను జయప్రదం చేయాలని టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి గ్రామపంచాయతీ కార్మికులను కోరారు. టోకెన్ సమ్మెకు సంబంధించిన సమ్మె నోటీసును పినపాక ఎంపీడీవో రామకృష్ణ ,ఎంపీవో వేంకటేశ్వర రావు కు ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని గ్రామ పంచాయతీ కార్మికులు తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారి శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నారని విమర్శించారు. గ్రామ పంచాయతీ కార్మికులకు 9500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు.

ఈ వేతనాలు కూడా ప్రతి నెల చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారు. వీరికి ఎలాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 27, 28 తేదీలలో రాష్ట్రవ్యాప్త టోకెన్ సమ్మె కు పిలుపునివ్వడం జరిగిందని, ఈ టోకెన్ సమ్మెలో ప్రతి ఒక్క గ్రామ పంచాయతీ కార్మికుడు పాల్గొని విజయవంతంచేసిప్రభుత్వానికికనువిప్పుకలిగించాలన్నారు .ఈ సమావేశంలో తిరుపతి, భాస్కర్, సతీష్, శంకర్, బుజ్జిబాబు, లక్ష్మయ్య, రామకృష్ణ, బాలరాజు, నాగరాజు, చంటి, కృష్ణ, ప్రసాద్ ,పాపారావు, పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలను స్ఫూర్తిగా తీసుకోవాలి - తహసిల్దార్ అద్దంకి నరేష్




జనసముద్రం న్యూస్,పినపాక, డిసెంబర్ 23.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల కేంద్రంలోని తాసిల్దార్ అద్దంకి నరేష్ తన కార్యాలయంలో క్రైస్తవ మత పెద్దలతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ముందుగా క్రైస్తవ సోదరులందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు .అనంతరం, సామూహిక క్రిస్టమస్ వేడుకల నిర్వహణకు ప్రభుత్వం నుండి 30వేల ఆర్థిక సహాయం అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలను స్ఫూర్తిగా తీసుకుని ప్రేమ, దయాగుణాన్ని అలవర్చుకోవాలని సూచించారు. శాంతి, సంతోషం, ప్రేమ, కరుణ, త్యాగానికి క్రిస్మస్ ప్రతీక అన్నారు. ఓర్పు, క్షమాగుణంతో ప్రజల హృద యాలను గెలుచుకున్న కరుణామయుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. ఏసుక్రీస్తు సూచించిన శాంతి మార్గంలో అందరూ నడవాలని, ప్రపంచవ్యాప్తంగా క్రిస్టమస్ పండుగకు ప్రాముఖ్యత ఉందని ,క్రైస్తవ సోదరులందరూ ఈ పండుగ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తుంటారని వారు నిర్వహించుకునే అతిపెద్ద పండుగ ఇదేనని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సమ్మయ్య, సూపర్డెంట్రమేష్,రెవిన్యూసిబ్బంది, పాస్టర్లు పాల్గొన్నారు.

# గురుస్వామి పొగాకు శ్రీనివాస్ నివాసం వద్ద అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ





యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.23,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామ వాస్తవ్యులు పొగాకు శ్రావణ్ కుమార్ (శ్రీనివాస్) గురు స్వామి నివాసం వద్ద అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం శబరిమల ప్రధానార్చకులు మురళి నంబూద్రి శబరిమల మేల్ శాంతి గురుస్వామి,గ్రామ పురోహితులు గౌరీభట్ల విజయకుమార్ శర్మ,ప్రమోద్ కుమార్ శర్మ,గురుస్వాములు బర్ల ఆంజనేయులు,

సాగర్,రాజ మల్లేష్ (బాబు),కడారి వెంకటేష్ ల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.పూజ అనంతరం సాగర్ గురు స్వామి,బాబు గురు స్వామి(రాజ మల్లేష్) కి పొగాకు శ్రీనివాస్ గురుస్వామి గజమాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,యాదాద్రి భువనగిరి జిల్లా క్రషర్స్ & స్టోన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మెట్టు మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ & పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,నాయకులు సంకూరి కృష్ణ,కొరిమీల్ల దేవేందర్ రెడ్డి,కొరిమీల్ల కృష్ణారెడ్డి,కడారి మహేష్,సంజీవ,ఆమిదాల పాండు గౌడ్,పొగాకు కృష్ణ,కొలిచెలిమ బాలరాజు(టిల్లు), ఆమిదాల శివ కుమార్ గౌడ్,శ్రీధర్ గౌడ్,పొగాకు పరమేష్,కుంచారపుబిక్షపతి,కొలిచెలిమసాయిలు,

అయ్యప్ప స్వాములు,అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):

మండలంలోని ఆర్నకొండ అక్షయ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సోమవారం నాడు పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు, ప్రిన్సిపాల్ తమ్మడి శ్రీమతి ఆధ్వర్యంలో పాఠశాలలో ముందస్తుగా 'క్రిస్మస్ వేడుకలను' ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లలను పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషాధరణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆట పాటలతో కనువిందు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరవ మహాసభల పోస్టర్ ఆవిష్కరన



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.23,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) రాష్ట్ర ఆరవ విద్య,వైజ్ఞానిక మహాసభల గోడపత్రికను బీబీనగర్ మండల కేంద్రంలోని టీఎస్ యుటిఎఫ్ నాయకత్వం సోమవారం సాయంత్రం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభలను రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ఈ సంవత్సరం రాష్ట్ర ఆరవ విద్య,వైజ్ఞానిక మహాసభలు నల్లగొండ జిల్లా కేంద్రంలో ఈనెల 28,29 మరియు 30 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని,ఈ మహాసభల్లో ప్రభుత్వ విద్యారంగంపై మేధావుల ఆధ్వర్యంలో లోతైన చర్చ జరుగుతుందనీ,రాబోయే కాలానికి ప్రభుత్వ విద్యా రంగం మరియు ఉపాధ్యాయుల అభ్యున్నతి కొరకు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,రోడ్డు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మరియు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కె.జంగయ్య,చావ రవి లు హాజరవుతారని తెలియజేశారు.అదేవిధంగా 1. "భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏం జరుగుతుంది?"అనే అంశంపై ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ 2."విద్యలో రాజ్యాంగ విలువలు"అనే అంశంపై ఆంధ్రజ్యోతి పూర్వ సంపాదకులు డాక్టర్ కే శ్రీనివాస్.3."జాతీయ విద్యా విధానం- ప్రభుత్వ విద్య పై ప్రభావం" అనే అంశంపై ఎస్ఎఫ్ఐ జేఎన్యు జాయింట్ సెక్రెటరీ కుమారి అయిషీ గోష్ ప్రసంగం ఉంటుందని తెలిపారు.అదేవిధంగా సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ ఆధ్వర్యంలో సాంస్కృతికప్రదర్శనలునిర్వహించడంజరుగుతుందని అన్నారు.జిల్లాలోని ఉపాధ్యాయులందరూ పెద్ద సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ఈకార్యక్రమంలోజిల్లాకార్యదర్శిఎస్.సుదర్శారెడ్డి,బి.దుర్గప్రసాద్,బినర్సిరెడ్డి,ఆర్.రాజు,వి.రమేష్,సి.హెచ్.ప్రకాష్,యశోదర.మమత,మనీష,శ్రవంతితదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్ష సమావేశం

**- రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవి**

**-జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి**



యాదాద్రి భువనగిరి జిల్లా డిసెంబర్.23,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించడం,విలువైన ప్రాణాలను కాపాడటానికి పకడ్బందీగా చర్యలు చేపట్టాలని జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.సోమవారం రోజు కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో రహదారి భద్రతా చర్యలు కీలకమైనవని అన్నారు. ఈ చర్యలను తీసుకోవడంలో అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని,ప్రతి శాఖ సమిష్టిగా పని చేయాలని సూచించారు.జిల్లాలో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్లు) గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు సమగ్ర చర్యలు చేపట్టాలన్నారు.

మానవ తప్పిదాలు,వాహనాలు,అత్యధిక వేగం వలన రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయన్నారు.రోడ్లపై రుంబుల్ స్ట్రిప్స్,స్టడ్స్,సూచిక బోర్డులు,బ్లింకర్స్ వంటి రహదారి సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు.రహదారి ఇరువైపులా నిబంధనలకు అనుగుణంగా ప్రదేశాలు ఉండేలా చూడాలన్నారు.

రహదారిపక్కనచెత్తను పడేయకుండా చూడాలని,అవి ప్రమాదాలకు దారితీసే అవకాశాలు ఉండవని చెప్పారు.ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అన్ని శాఖల మధ్య సమన్వయంతో జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు సంభవించకుండ పటిష్టంగా ఏర్పాట్లు చేయాలన్నారు.అధిక వేగం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని,వేగ పరిమితిని ఖచ్చితంగా అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఈఓ శోభారాణి,రెవిన్యూ డివిజనల్ అధికారికృష్ణారెడ్డి,సంబంధితఅధికారులుపాల్గొన్నారు

# ఏకశిల స్కూల్ లో ప్రీ క్రిస్మస్ వేడుకలు



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ డిసెంబెర్23: హన్మకొండ లోని రెడ్డి కాలనీ యందు ఏకశిల కాన్సెప్ట్ పాఠశాలలో సోమవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

ఈ వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ప్రాథమికస్థాయివిద్యార్థులు,ఉపాధ్యాయులుసంయుక్తంగా క్రీస్తు పుట్టిన ప్రదేశంగా గడ్డితో పాకను నిర్మించారు.నిర్మించిన పాకలో ఏసుక్రీస్తు ప్రతిమను పెట్టి చుట్టూరా ఆకులు,కొమ్మలు,బెలూన్లతో రంగురంగుల పూలతో అందంగా అలంకరించి శోభాయమానంగా పండుగను జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఏసుక్రీస్తు బోధనలు నేటితరానికినిత్య అనుసరణీయమని అన్నారు.క్రిస్మస్ క్రైస్తవుల పండుగ అయినప్పటికి అన్నీ మతాలవారు సమానంగా గౌరవించాలని సోదర భావంతో కలిసి మెలిసివుండాలనిపిలుపునిచ్చారు.

ఇలాంటి విశిష్టతను విద్యార్థులకు తెలియచేయడానికి పాఠశాలలోఅన్నిమతాలపండుగలనునిర్వహించుకునేలా వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు.

ఈకార్యక్రమంలోవైస్ప్రిన్సిపాల్స్వప్నరెడ్డి, ఉపాధ్యాయులుశోభ,పావని,సుమాంజలి,హరిత, విద్యార్థులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# మార్పు అంటే విగ్రహాల మార్పు కాదు..ఆరు అరుగ్యారంటీ లను అమలు చేయాలి.

## అసలు పని 6 గ్యారెంటీ లు అమలు చేయకుండా కొసరు పనులతో పబ్బం గడుపుతు కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ పార్టీ



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా,
జనసముద్రం న్యూస్, డిసెంబర్ 23 :

మండలం నారాయణపురం గ్రామం లో తెలంగాణా తల్లి విగ్రహం కు పాలభిషేకం చేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి లింగాల కమల్ రాజు, రాష్ట్ర మాజీ విత్తనాభి వృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు. బోనకల్ మండలం నారాయణ పురం గ్రామం లో గల ఉద్యమ కాలంలో ఉద్యమ స్ఫూర్తిని నింపిన తెలంగాణా తల్లి విగ్రహానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు రాష్ట్ర మాజీ విత్తన అభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు బోనాకల్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి పాలాభిషేకం చేయటం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల పేరుతో 600 అబద్ధాలు ఆడి అధికారం లోకి వచ్చి గ్యారంటీల అమలు తుంగలో తొక్కి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రవేశ పెట్టిన ప్రజాదరణ కలిగిన సంక్షేమ పథకాలు నిలిపి వేసి రాక్షస ఆనందం పొందుతూ విగ్రహాల మార్పు, అక్రమ కేసులు, పేదల, ఇళ్లు కూల్చివేతలు, కక్ష సాధింపు చర్యలు తప్ప రాష్ట్రానికి చేసింది ఏమీలేదు అని, దేశం లోనే పెట్టుబడులకు 1 గా నిలయం ఐన రాష్ట్రాన్ని అదో పాతాలని పంపే పెద్ద అసమర్థ పాలన తెలంగాణా రాష్ట్రం లో జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, రైతు నాయకులు వేమూరి ప్రసాద్, మాజీ జడ్పిటిసి కొండ, మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వర్రావు, మండల నాయకులు కాకాని శ్రీనివాసరావు, పార ప్రసాద్ ఎస్సీ సెల్ నాయకులు గద్దల వెంకటేశ్వరరావు, కనకయ్య,మాజీ సర్పంచ్ జెర్రి పోతుల రవీంద్ర , కొనకంచి నాగరాజు, కంచర్ల అచ్చయ్య, ఎనమద్ది శ్రీను,కొండ, చిట్టి మోతు నాగేశ్వరావు, వీరబాబు, బాబు, రాధాకృష్ణ, రూబీన్ తదితర మండలంలో వివిధ గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

# జాతీయ రైతు దినోత్సవాన్ని నిర్వహించిన అనురాగ్ యూనివర్సిటీ విద్యార్థులు







మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.23) జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మండలం ఔషపూర్:-జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా అనురాగ్ యూనివర్సిటీ బీఎస్సీ అగ్రికల్చర్ నాలుగో సంవత్సరం విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ పని అనుభవ కార్యక్రమం మరియు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ లో భాగంగా బీబీనగర్ మండలంజమీలపేట గ్రామంలో నూతన వ్యవసాయ పద్ధతుల పైన అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గ్రామ ప్రముఖులు మాజీ ఎంపిటిసి కొమ్మిడి సుభాష్ రెడ్డి,మాజీ సర్పంచ్ ఎరుకల పాండురంగం గౌడ్,మాజీ ఉపసర్పంచ్ తిప్పరబోయిన శ్రీకాంత్ యాదవ్ హాజరయ్యారు.

అనురాగ్ యూనివర్సిటీలో ఆర్ ఏ డబ్ల్యూ ఇన్చార్జి డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి డాక్టర్ దివాకర్ రెడ్డి,అధ్యాపకులైన డాక్టర్ ఐశ్వర్య పార్వతి పాల్గొన్నారు.గ్రామీణ రైతు దినోత్సవ కార్యక్రమంలో హాజరై విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.

## బాలికల హాస్టల్ లో నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి(జనసముద్రం న్యూస్)డిసెంబర్ 24:
గంగాధర బీసీ బాలికల గురుకుల పాఠశాలలో నీటి సమస్య ఉందని స్కూల్ ప్రిన్సిపాల్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకు వెళ్ళగానే తక్షణమే స్పందించి బోర్వెల్ పంపించి బోర్ వేయించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బోర్ ప్రారంభించి విద్యార్థుల నీటి సమస్య తీర్చారు. తదనాంతరం విద్యార్థులు మరియు అధ్యపకులతో మాట్లాడి హాస్టల్ పరిస్థితులు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత పాలకులు గురుకుల హాస్టళ్లను నిర్వీర్యం చేసారని నియోజకవర్గంలో విద్యా వ్యవస్థ మెరుగుకోసం పాటు పడతామని, హాస్టళ్లలో ఎలాంటి సమస్య ఉన్నా నాదృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కారం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత, కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి రోమాల రమేష్, వొడ్నాల యగ్నేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, సత్తు కనకయ్య, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు పాలాభిషేకం



ఖానాపూర్ నియోజకవర్గం డిసెంబర్ 23 జనసముద్రం న్యూస్
మంచిర్యాల జిల్లా ఉద్యమ నిరుద్యోగ కళాకారుల ఆధ్వర్యంలో ఆదివారం రోజున టిపిసిసి అధ్యక్షుడు శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ శాసనమండలిలో నిరుద్యోగ కళాకారుల గురించి సానుకూలంగా స్పందించినందుకు గాను సాంస్కృతిక సారథి చైర్మన్ జీవి వెన్నెల గద్దర్ కి రాష్ట్ర కమిటీ ఆదేశానుసారంగా అనువోజు వెంకన్న దరువు అంజన్న నకిరేకంటి కిరణ్ కుమార్ చక్రాల రగన్న నేర్నాల కిషోర్ వీరి ఆదేశానుసారంగా ఈరోజు మంచిర్యాల జిల్లా కేంద్రంలో పాలాభిషేకం చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఇన్చార్జి కొండుకూరి రాజు ధూంధాం కళాకారుడు లింగంపల్లి రాజలింగం మహిళా అధ్యక్షురాలు. కొంకటి రాజేశ్వరి, మహంకాళి శారద .ఆవునూరి సత్య రేగుంట హరీష్ , చల్ల వెంకటేష్ , ముల్కల చంద్రశేఖర్ ,తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ వెంటనే రాజీనామా చేయాలి

జన సముద్రం న్యూస్ డిసెంబర్ 24 హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి అలవాల రవికుమార్
,కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ ప్రెస్ మీట్ ద్వారా తీవ్రంగా ఖండించిది.సోమవారం సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ లో ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు మాట్లాడుతూ అంబేద్కర్‌ను కించపరిచేలా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించబోదన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మతోన్మాద మంత్రికి బుద్ధి ప్రసాదించాలని వారు



ఎద్దేవా చేశారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు,జిల్లా ఎం జె ఎఫ్ అధికార ప్రతి నిధి దేవపంగు బాబు మాదిగ, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ,నెలమరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ప్రధాని భారతరత్న పీవి నరసింహారావుకు ఘనంగా నివాళులు





- జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతులకు సన్మానం
- ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
మాజీ ప్రధాని భారతరత్న పీవి.నరసింహారావు వర్థంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. జాతీయ రైతు దినోత్సవం పురస్కరించుకుని పంట సాగులో ఆధునిక పద్ధతులు అవలంబిస్తూ అధిక దిగుబడులు తీస్తున్న పలువురు రైతులను కాంగ్రెస్ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలోని సెయింట్ మదర్ థెరిసా పాఠశాలలో నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, నాయకులు పెరుమాండ్ల గంగయ్య గౌడ్, ముద్దం తిరుపతి, గుర్రం రాజేందర్ రెడ్డి, గుర్రం రమేష్ గౌడ్, చిలుక సంజీవ్, చిలుముళ్ళ స్వప్న మొదలగు నాయకులు పాల్గొన్నారు

## కేక్ కటింగ్ సెమీ క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు



జనసముద్రం న్యూస్ డిసెంబర్ 24
హుజూర్నగర్ నియోజకవర్గం
హుజూర్నగర్ కౌడియన్ ఫంక్షన్ హాల్ లో పౌరసరఫరాల మరియు భారీ నీటి పారుదల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ నలమాధవ్ కుమార్ రెడ్డి గారి ఆదేశాల మేరకు సెమీ క్రిస్టమస్ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డీవో గారు ఎమ్మార్వో గారు నియోజకవర్గ పరిధిలో ఎమ్మార్వోలు హుజూర్నగర్ పాస్టర్స్ పాస్టర్ల సంఘం ముఖ్య సలహాదారుడు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగని నాగన్న గౌడ్ గారు హుజూర్నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చరమంద రాజుగారు హుజూర్నగర్ మున్సిపల్ చైర్ పర్సన్ గెల్లి అర్చన రవి గారు మున్సిపల్ వైస్ చైర్మన్ కోతిసంపత్ రెడ్డి గారు నేడింజర్ల మున్సిపల్ చైర్ పర్సన్ బచ్చలకూరి ప్రకాష్ గారు హుజూర్నగర్ మున్సిపల్ కౌన్సిలర్లు మరియు తదితరులు పాల్గొన్నారు

## మట్టిలో నుండి బంగారాన్ని పండించే రైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు

## పొనకల్ సర్పంచ్ బి సి అభ్యర్థి ముత్యం భాస్కర్



ఖానాపూర్ నియోజకవర్గం
డిసెంబర్ 23 జనసముద్రం న్యూస్
రైతుల వల్ల అనేక సెక్టర్లు లబ్దిపొందుతున్నాయి కోట్లు సంపాదిస్తున్నారు కాదు కదా అప్పుల పాలు అవుతున్నారు ఏ ప్రభుత్వం చూసినా కూడా మాది రైతును రాజులు చేసే ప్రభుత్వంఅని ఊదరగా గొడుతాయి.కానీ అధికారంలోకి వచ్చాక కార్పొరేట్ శక్తులకు లాభం చేకూర్చి రైతులకు నష్టం చేసే విధంగా వారి విధానాలు ఉంటున్నాయి అనేది నగ్నసత్యం ఎవరైతే రైతు తను పండించిన పంటకు తానే ధర నిర్ణయిస్తాడొ ఆనాడే రైతు రాజై నట్టు.. ఈ రైతుల రుణమాఫీలు రైతు బంధులు రైతు భరోసా లు రైతుల బ్రతుకులు మార్చలేము కాకపోతే కొంతమేరకు తాత్కాలిక ఉపశమనం ఇస్తున్నాయి. రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చినప్పుడే రైతులు బాగుపడతారు
అని పొనకల్ బీసీ సర్పంచి అభ్యర్థి ముత్యం భాస్కర్ అన్నారు.

## మాజీ ప్రధాని పి.వి విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించిన.వొడితల సతీష్

డిసెంబర్ 23
జనసముద్రం న్యూస్
తెలంగాణ ముద్దుబిడ్డ"భారతరత్న" ఆర్థిక సంస్కరణ పితామహుడు మాజీ ప్రధాని దివంగత పి.వి.నరసింహారావు 20వ వర్థంతి సందర్భంగా హనుమకొండ బస్టాండ్ వద్ద ఉన్న పీవీ విగ్రహం వద్ద విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్




## అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం.



జనసముద్రం న్యూస్, బూర్గంపాడు, డిసెంబర్ 23 .
సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షా దిష్టిబొమ్మను సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర హెూంశాఖ మంత్రి అమీత్ షా అంబేద్కర్ పై పార్లమెంట్లో చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బూర్గంపాడు మండల కేంద్రంలో దిష్టిబొమ్మని దహనం చేయటం జరిగిందని అంబేద్కర్ రాజ్యాంగంలో అన్ని జాతులకు సమానత్వం ఉండాలని ప్రతి పౌరులకి హక్కు కల్పిస్తూ రాసిన రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ని అవమానించడం చాలా దారుణమని అన్నారు.
రిజర్వేషన్లు ఉండటం మూలాన కేంద్రంలో ఉన్న బిజెపి మంత్రులు గాని ,ఎంపీలు గాని అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు ద్వారా పార్లమెంట్ సభకు ప్రతి ఒక్కరూ ఎంపిక అయితున్నారని ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీలకు అలాంటి రిజర్వేషన్ లేకుండా చేయాలని చూస్తున్న
బిజెపి, ఎన్డీఏ ప్రభుత్వం అనేక కుట్రలతో రాజ్యాంగాన్ని లేకుండా చేయాలని బిజెపి అనేక కుట్రలు చేస్తున్నారని, ఆర్ఎస్ఎస్, బజరంగ్దళ్ ఇతర బిజెపికి సంబంధించిన పార్టీలు రాజ్యాంగాన్నికి తూట్లు పొడుస్తున్న పరిస్థితి ఈ దేశంలో నెలకొన్నదని కావున దేశంలో ఉన్న ప్రతి పౌరుడు తీవ్రంగా అమిషా వైఖరిని ఖండించాలని పార్లమెంటు నుండి బర్తరఫ్ చేయాలని అన్నారు. ఇలాంటి మత ఘర్షణలు పెట్టే మత పార్టీలని ప్రజల నుంచి దూరంగా ఉంచాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కమిటీ తరపున మండల ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, పాండవుల రామనాథం, ఎస్ కె అబిదా, భయ్యా రాము, మాజీ జడ్పిటిసి భూపాల్ నరసింహారావు, పాపారావు, శ్రీను, వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram